విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

శనివారం 10 ఆగస్టు 2024 8 పేజీలు

ఆర్టీసీ బలోపేతానికి ప్రభుత్వం కృషి

నూతన బస్సులు ప్రారంభించిన మంత్రి కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : ఆర్టీసీ డిపోలో శుక్రవారం మంత్రి కొల్లు రవీంద్ర 5 నూతన బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో తమ ప్రభుత్వం ఆర్టీసీ బలోపేతానికి, ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి కృషి చేసిందన్నారు. ఐతే గత ప్రభుత్వం ఆర్టీసీ విలీనం పేరుతో అప్పుల పాలు చేసిందన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వం రాగానే ఆర్టీసీని బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక చర్యలు చేపట్టారన్నారు. ఇచ్చిన హామీ మేరకు త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1500 కొత్త బస్సులను మిగతా 2 లో ...

కిడ్నీ బాధితుల వేదనలు.. పాలకులకు పట్టదా..?

సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

వంద మీటర్ల పాదయాత్రలో ప్రజలు పాల్గొనాలని వినతి

విశాలాంధ్ర-ఏ.కొండూరు: ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు, గంపలగూడెం మండలాల్లో కిడ్నీ బాధితుల ప్రాణాలు పోతున్న, కిడ్నీ బాధితులకు కృష్ణా జలాలను సరఫరా చేయాలని ప్రజలు గిరిజనులు వేడుకుంటున్నా వారి వేదనలు ప్రభుత్వానికి పాలకులకు పట్టడం లేదని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ విమర్శించారు. కిడ్నీ బాధితులకు న్యాయం చేయాలని, కృష్ణా జలాలను సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ 'సీపీఐ ప్రజా ఆరోగ్య పరిరక్షణ పాదయాత్ర'ను జయప్రదం చేయాలని కోరుతూ జరిగిన సీపీఐ ఎ.కొండూరు కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సీపీఐ సీనియర్ నాయకులు దాడి ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శంకర్ మాట్లాడుతూ వందల మంది కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన తండాల ప్రజలు కిడ్నీ వ్యాధి బారినపడి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నా, ప్రభుత్వం కంటి తుడుపుగా ఏర్పాటు చేసిన ఎ.కొండూరు డయాలసిస్ సెంటర్లో అర్హత కలిగిన నిపుణులు, అంబులెన్స్ లేకపోవుట వలన గిరిజనుల ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. "పాడెక్కుతున్న ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని" కోరుతూ సీపీఐ ఆధ్వర్యాన ఆగస్టు 27,28, 29 తేదీలలో రాజకీయాలకు అతీతంగా తిరువూరు నియోజకవర్గం ఎ.కొండూరు లోని డయాలసిస్ సెంట్రల్ నుండి విజయవాడ కలెక్టరు కార్యాలయం వరకు జరిగే "ప్రజా ఆరోగ్య పరిరక్షణ పాదయాత్ర" నిర్వహించ నున్నట్లు తెలిపారు. సీపీఐ ఎన్టీఆర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జరగనున్న 100 కిలోమీటర్ల పాదయాత్రలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజర్యో పరిరక్షణ యాత్ర పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు తూము కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, ఎ.కొండూరు మండల కార్యదర్శి మేకల డేవిడ్, తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్కే నాగుల్ మీరా, స్థానిక నాయకులు పంబి మోహనరావు, ముచ్చింతల వెంకటేశ్వరరావు, మేకల మోషే, కె.సురేష్, బి.ఉపేంద్ర, ఎం.మహేష్, ఎం.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులకు

స్థలాలు గుర్తించాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : రాష్ట్ర ప్రభుత్వం అమరావతి నుంచి చేపట్టిన ఔటర్ రింగ్‌రోడ్డు సమీపంలో మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులు అభివృద్ధి కోసం 120 నుంచి 150 ఎకరాల ప్రభుత్వ భూములు అవసరం ఉందని, అందుకోసం భూములను గుర్తించి కేటాయించాలని జిల్లా కలెక్టర్ బాలాజీ ఆదేశించారు. కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జాయింట్ కలెక్టర్ గీతాంజలీ శర్మ కలిసి రెవెన్యూ అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యంత ప్రాధాన్యత కార్యక్రమం అన్నారు. జిల్లాలో ఔటర్ రింగ్‌రోడ్ సమీపంలో మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కుల అభివృద్ధి పరచుటకు అవసరమైన స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. వినియోగదారులకు మిగతా 2 లో ...

కార్మిక సమస్యలు పరిష్కరించాలి

మోదుమూడి రామారావు

విశాలాంధ్ర-మచిలీపట్నం: మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక నగరపాలక సంస్థ ఎదుట శుక్రవారం ఏఐటీయూసీ అనుబంధ సంస్థ అయిన ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరణ చేయాలని, వేతనాలు పెంపుదల చేసి వారికి మేలు చేయాలని, కార్మికులను రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్న ఒప్పంద కార్మికులకు నూతన వేతనాలు సిఫారసు కమిటీ మేరకు జీతాలు పెంచాలని లేని పక్షంలో కార్మికుల తరపున నిరసన తెలియజేయడానికి సిద్ధంగా ఉంటామని ఆయన హెచ్చరించారు. పర్మినెంట్ వర్కర్స్ కు ఆదివారం రోజు అలాగే పండుగలలోని సెలవు కూడా వర్తింపచేయాలని ఆయన అన్నారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ నియోజవర్గ అధ్యక్షులు తాడిపర్తి రామకృష్ణ మాట్లాడుతూ ఏపీ మున్సి పల్ వర్కర్స్ పిలుపులో భాగంగా మున్సిపల్ కార్మికుల సమస్యలపై నిర సన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. అనంతరం నగర కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యర్రం శెట్టి ఈశ్వరరావు, యర్రంశెట్టి శ్రీమన్నారాయణ రమణమ్మ, పి. సంధ్యారాణి, ఎస్. నాగమణి, వై.మాధవ వెంకట కృష్ణ, గుర్రం దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో

మార్మోగిన 'క్విట్ కార్పొరేట్'

- నిరసనలు తెలిపిన కార్మిక, రైతు సంఘాలు
- కార్పొరేట్ ఆస్తులు జాతీయం చేయాలి
- ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు, పల్నాడు జిల్లాలో 'క్విట్ కార్పొరేట్' నినాదం మార్మోమ్రోగింది. కేంద్ర కార్మిక, రైతు సంఘాల పిలుపులో భాగంగా గుంటూరు పల్నాడు జిల్లాల్లోని కార్మిక, రైతు సంఘాలు పెద్దఎత్తున నిరసనలు తెలియజేశాయి. కేంద్ర సంస్థల కార్యాలయాల వద్ద, ఆయా ప్రాంతాల ప్రధాన కూడళ్లల్లో ఎర్రజెండాలు చేతబూని కేంద్రంలోని మోదీ ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై మండిపడ్డాయి. లక్షల కోట్ల సంపదను కార్పొరేట్‌లకు దోచిపెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశాయి. గుంటూరు నగరం శంకర్‌విలాస్ సెంటర్‌లో జరిగిన నిరసన కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చల శివాజీ, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఉల్లిగడ్డ నాగేశ్వరరావులు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తూ లక్షల కోట్ల సంపదను వారికి దోచిపెడుతుందని విమర్శించారు. కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన బడ్జెట్ కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని, దీనిని వ్యతిరేకిస్తూ ప్రజా బడ్జెట్ కోసం పోరా టాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఏఐటీ యూసీ నగర అధ్యక్షులు రావుల అంజిబాబు, సీఐటీయూ పశ్చిమ కమిటీ ప్రధాన కార్యదర్శి మిగతా 2 లో ...

రైతు వ్యతిరేక విధానాలపై

సంఘటిత పోరాటం చేయాలి

సురేంద్రనాథ్ బెనర్జీ

విశాలాంధ్ర-చల్లపల్లి : కేంద్ర ప్రభుత్వం తెచ్చిన రైతు వ్యతిరేక చట్టాలకు నిరసనగా రైతులంతా సంఘటితమై పోరాడాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ పిలుపునిచ్చారు. సంయుక్త కిసాన్ మోర్చా కేంద్ర కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో తలపెట్టిన క్విట్ కార్పొరేట్ కార్యక్రమం సందర్భంగా శుక్రవారం చల్లపల్లి ప్రధాన సెంట్రర్‌లో అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కేంద్రం ప్రవేశపెట్టిన నూతన వ్యవసాయ చట్టాలతో దేశానికీ ప్రమాదం పొంచి ఉందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను కేంద్రప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సును అమలు చేస్తానని అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ఆమాటను విస్మరించి రైతుల నడ్డి విరిచే చట్టాలను తీసుకువచ్చిందన్నారు. కార్పొరేట్ కంపెనీలకు, కాంట్రాక్టర్లను ప్రోత్సహించే విధంగా చట్టాలను చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ వ్యవసాయాన్ని ప్రత్సాహిస్తూ వ్యవసాయదారుల్ని కూలీలుగా మార్చేందుకు కుట్ర జరుగుతుందన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని ప్రగల్భాలు పలికిన నరేంద్ర మోడీ అధికారం చేపట్టాక రైతుల నడ్డి విరిచే మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

ఆర్టీసీ బలోపేతానికి ప్రభుత్వం కృషి

ఆర్టీసీకి ఇవ్వాలనే లక్ష్యంతో మొదట విడుతలో 200 బస్సులు వచ్చాయని, వాటిలో మచిలీపట్నం డిపోకు 5 బస్సులు వచ్చినట్లు తెలిపారు. మచిలీపట్నంలో మురుగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ డిపోలో ప్రయాణికుల సౌకర్యాలు మెరుగు పరచుటకు, ప్రజల డిమాండ్ ఉన్న ప్రాంతాలకు సర్వీసులు ఏర్పాటు చేయ దానికి కృషి చేస్తామన్నారు. ఈ రోజు ప్రారంభించిన బస్సుల్లో రెండు బస్సులు స్టార్ లైనర్లు బిహెచ్ఇఎల్ సర్వీసులు కాగా, మూడు బస్సులు విజయవాడకు నాన్‌స్టాప్ సర్వీసులుగా నడపనున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి వాణిశ్రీ, మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్దిరాజులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ బాబాప్రసాద్, స్థానిక జనసేన నాయకులు బండి రామకృష్ణ, కుంచె నాని, మాజీ జెడ్పీటీసీ లంకె నారాయణ ప్రసాద్, మాజీ ఏఎంసీ చైర్మన్ గోపు సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

లాజిస్టిక్ పార్కులకు స్థలాలు గుర్తించాలి

అవసరమైన వస్తువులు. సేవలు అందించేందుకు ఈ పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయని, తద్వారా పెట్టుబడులు విశేషంగా ఆకర్షించి రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి, ఆర్థిక పురోభివృద్ధి సాధించవచ్చున్నారు. తాత్కాలిక అలైన్మెంట్ ప్రకారం అమరావతి నుంచి ఔటర్ రింగ్‌రోడ్ గన్నవరం మండలంలోని బల్లిపర్రు, సగ్గురుమని, కంకిపాడు మండలంలోని దావులూరు, కోలవెన్ను, మారేడుమాక, నెప్పల్లి, తోట్లవల్లూరు మండలంలోని బొద్దపాడు, చిన్న పులిపాక, నార్త్, సౌత్ వల్లూరు గ్రామాల్లో రాబోతోంద న్నారు. ఆ గ్రామాల్లో పార్కులను ఏర్పాటు చేసేందుకు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని అనుకూలమైన భూములను గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో ఇన్చార్జ్ డిఆర్‌ఓ శ్రీదేవి, గుడివాడ, ఉయ్యూరు ఆర్డీఓలు పి. పద్మావతి, డి. రాజు, తహసీల్దారులు శివయ్య, భావన్నారాయణ, డీటీలు, వీఆర్వోలు పాల్గొన్నారు.

మార్మోగిన 'క్విట్ కార్పొరేట్'

బి.ముత్యాలరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమ ంలో ఏరువాక రైతు సంఘం నాయకులు వెల్పూరి నాగేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు, ఉపాధ్యక్షులు కోట మాల్యాద్రి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, సీఐటీయూ తూర్పు కమిటీ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు, ఎనికే కాశీం వలి, ఎస్‌కే షకీలా పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక విధానాలపై సంఘటిత పోరాటం చేయాలి

విధంగా చట్టాలు తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు కొమ్ముగాసే విధంగా కేంద్రంలో పరిపాలన సాగుతుందని ఆవేదన వెలిబుచ్చారు. రైతు సమస్యలపై పోరాడేందుకు పార్టీలకతీతంగా రైతు సంఘాల నాయకులు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అవనిగడ్డ నియోజకవర్గ అధ్యక్షులు వేము రత్నగిరిరావు, సిపిఐ నాయకులు మల్లు పెద్ది బోసు, డొక్కు శ్రీనివాసరావు, అల్లూరి బాబురావు, సిద్ద బత్తుల బాలయ్య, సిపిఎం నాయకులు యద్దనపూడి మధు, వాకా రామచంద్రరావు, మహమ్మద్ కరీముల్లా, రైతు కూలీ సంఘం నాయకులు జన్ను జగన్, సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు జనార్ధన్ రావు, ఈపూర్ రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీర్ రిజ్వాన్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-విజయవాడ: ఏపీ ట్రాన్స్ కో 220 కేవీ ఉప విద్యుత్ కేంద్రం పరిధిలో గుణదల-వీటీపీఎస్ మధ్య గల లైన్లను ఆధునీకరణలో భాగంగా కొన్ని మార్పులు చేయనున్న నేపథ్యంలో శనివారం గుణదల ప్రాంతంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఓఅండ్ఎం) ఎం.ఈశ్వరయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పనుల కారణంగా అత్యయిక పరిస్థితి ఉత్పన్నం అయితే మాత్రమే విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

భట్టాచార్యకు ఘన నివాళి

విశాలాంధ్ర - చల్లపల్లి : భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సీనియర్ నాయకులు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ బుద్ధదేవ్ భట్టాచార్యకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కమ్యూనిస్టు పార్టీల నాయకుల ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. చల్లపల్లి ప్రధాన సెంటర్లో రమేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు భట్టాచార్య చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, మల్లు పెద్ది బోసు పాల్గొన్నారు.

కార్పొరేట్ కంపెనీలను దూరం పెడదాం... వ్యవసాయాన్ని రక్షించుకుందాం

విశాలాంధ్ర- విజయవాడ: దేశ సంపదను, సహజ వనరులను కొల్లగొడుతూ, దేశాన్ని పట్టిపీడిస్తున్న బహుళజాతి కంపెనీలను తరిమికొట్టాలని రైతు నేత, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు రైతాంగానికి పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా కార్మిక, కర్షక సంఘాల నేతృత్వంలో విజయవాడ లెనిన్ సెంటర్‌లో శుక్రవారం జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ నిరసన దీక్ష శిబిరానికి అధ్యక్షవర్గంగా మల్నీడి యల్లమందరావు, పగడాల ఆంజనేయులు వ్యవహరించారు. ఈ సందర్భంగా శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ క్విట్ ఇండియా స్ఫూర్తితో దేశం నుంచి విదేశీ, స్వదేశీ బహుళ జాతి కంపెనీలను తరిమికొట్టాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో తీసుకొచ్చిన నాలుగు నల్ల చట్టాలని రద్దు చేసినప్పటికీ, పరోక్షంగా అదే విధానాలను కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగంలో విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ ఇతర అన్ని రంగాల్లోనూ బహుళ జాతి కంపెనీల ప్రవేశంతో వ్యవసాయ రంగంలో తీవ్రంగా రైతాంగం నష్టపోతున్నారని చెప్పారు. రైతాంగ డిమాండ్ల పరిష్కరించలేని పక్షంలో, రాబోయే రోజుల్లో కార్మిక, కర్షకుల నేతృత్వంలో పెద్ద ఎత్తున మరో ఉద్యమానికి నాంది పలుకుతామని హెచ్చరించారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ మాట్లాడుతూ పారిశ్రామిక రంగంలో 42 కార్మిక చట్టాలు రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్ల విధానాలను తీసుకురావటాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నో పోరాటాలు చేసిన సాధించుకున్న కార్మికుల హక్కులను మోదీ ప్రభుత్వం రద్దు చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగం సంస్థల్ని కార్పొరేట్ కంపెనీలకు ధారదత్తం చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగంలోని బ్యాంకులు, రైల్వే, బీఎస్ఎన్ఎల్ వంటి సంస్థలు మోదీ విధానాలతో కుదేలు అవుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల రాష్ట్ర నాయకులు వైకేశరావు, బుద్ది రమేష్, ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.తిరుమలై రామన్, కార్మిక సంఘం నాయకులు మూలి సాంబశివరావు, కేఆర్ ఆంజనేయులు, కొట్టు రమణరావు, ఎం సూర్యనారాయణ, సింహాద్రి ఝాన్సీ, డి హరినాథ్, చుండూరి రంగారావు, మరీదు ప్రసాద్ బాబు, బసవయ్య యం.హరిబాబు, ఏ వెంకటేశ్వర్‌రావు జె కిషోర్ బాబు, ఎ. రవిచంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోట కళ్యాణ్, ప్రజానాట్యమండలి నాయకులు రంగారెడ్డి, అనిల్, ప్రముఖ స్వతంత్ర సమరయోధులు రాంపల్లి నరసాయమ్మ కుమారుడు రాంపల్లి సూర్యనారాయణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. తొలుత ప్రముఖ స్వతంత్ర సమరయోధులు రాంపల్లి నరసాయమ్మ నిరసన దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఆనాటి క్విట్ ఇండియా పోరాటాల్ని వివరించారు.

15న అన్నా క్యాంటీన్లు ప్రారంభం: కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : నిరుపేదలకు నామ మాత్రపు ధరకే భోజనం, అల్పాహారాన్ని అందించే అన్న క్యాంటీన్లుత ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 15వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లను లాంచనంగా ప్రారంభించనున్న నేపథ్యంలో నగరంలో ప్రారంభించే అన్న క్యాంటీన్ల నిర్వహణ పనులను రేపటికల్ల పూర్తి చేసి సిద్ధం చేయాలన్నారు. దీనిలో భాగంగా వన్‌టౌన్ గాంధీ పార్కు వద్ద, అలంకార్ ధర్నాచౌక్ వద్ద అన్న క్యాంటీన్ల నిర్మాణ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా.సృజన, నగరపాలక సంస్థ కమీషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర, ఆర్డీవో బీహెచ్.భవానీ శంకర్‌లతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్న క్యాంటీన్ల ద్వారా నిరుపేదలకు నాణ్యమైన ఆహారాన్ని ఐదు రూపాయలకు అందించనున్నట్లు తెలిపారు. పేదలకు పట్టెడన్నం పెట్టే ఉద్దేశంతో అన్న క్యాంటీన్లు ప్రారంభించనున్నామని, క్యాలిటీ, క్వాంటిటీ విషయంలో రాజీ పడకుండా నాణ్యమైన ఆహారాన్ని అందించే విధంగా సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి రోజు ఉదయం అల్పాహారంతో పాటు మధ్యాహ్నం, రాత్రి భోజనం, మూడు పూటలా అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు 15 రూపాయలకే లభ్యం కానున్నట్లు తెలిపారు. క్యాంటీన్లు ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేసి సిద్ధం చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్లు డా.ఎం.మహేష్, కేవీ.సత్యవతి, ఈఈ శ్రీనివాస్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

విదేశీ విద్యపై జ్ఞానధన్ అవగాహన సదస్సు

విశాలాంధ్ర-విజయవాడ: విదేశీ విద్య భవిష్యత్తుపై జ్ఞానధన్ విజయవాడలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వారి పార్టనర్ మీట్‌ను విజయవంతంగా నిర్వహించింది. పరిశ్రమ ప్రముఖులు, నిపుణులను కలిసి విదేశాల్లోని అధ్యయనం అభివృద్ధి చెందుతున్న ల్యాండ్‌స్కేప్ గురించి చర్చించింది. విజయవాడలోని హయత్ ప్లేస్‌లో జరిగిన ఈ కార్యక్రమం విదేశీ విద్యా రంగంలో ప్రస్తుత ట్రెండ్లు భవిష్యత్తు అంచనాలపై దృష్టి సారించి నెట్‌వర్కింగ్ అవకాశాలకు వేదికను అందించింది. ముఖ్యంగా 'అడాప్టింగ్ టు షిఫ్ట్‌లు: మాస్టరింగ్ ది కరెంట్ స్టడీ అబ్రాడ్ మార్కెట్' అనే పేరుతో జరిగిన చర్చ. ప్యానలిస్ట్‌లలో పరిశ్రమ నిపుణులు ఉన్నారు: జయశ్రీ నటరాజన్, సౌత్ ఇండియా రీజినల్ హెడ్, వెంకటేశ్వర రెడ్డి, వరల్డ్‌వైడ్ ఎద్యు కన్సల్టెంట్స్‌లో మేనేజింగ్ పార్ట్‌నర్, అకడమిక్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఆపరేషన్స్ మేనేజర్ సంతోష్. కొనసాగుతున్న మాంద్యం కారణంగా విదేశాల్లో చదువుపై ఆసక్తి తగ్గుముఖం పట్టిందని వెంకటేశ్వర్ రెడ్డి పరిశ్రమలో కొన్నేళ్లుగా అనేక హెచ్చు తగ్గులను చూశానని పేర్కొన్నారు. అమన్ జైన్, ప్రతి క్రీడాకారుడు వారి బలాలపై దృష్టి సారించే పర్యావరణ వ్యవస్థలో భాగస్వామ్యం ప్రాముఖ్యతను నొక్కి చెప్పడం ద్వారా చర్చను ముగించారు. భాగస్వామ్యాల, ఆవిష్కరణలపై దృష్టి సారించడంతో, విదేశీ విద్యలో భవిష్యత్ పురోగతి, బలమైన పొత్తులకు మార్గం సుగమం చేసింది.

నిరుద్యోగులను కార్పొరేట్ కంపెనీలకు అమ్మేస్తున్న సుజనా చౌదరి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న గ్రూప్-1 ,గ్రూప్ -2, గ్రూప్ -3 ,ఉద్యోగాలకు పై నోటిఫికేషన్స్ గురించి మాట్లాడటం కాకుండా ముత్తూట్ ఫైనాన్స్‌లో ఉద్యోగాలను బీజేపీ విజయవాడ పశ్చిమ నియోకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఇప్పిస్తామనటం ఏమిటి? అని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం.సాయికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో సూటిగా ప్రశ్నించారు. ఎమ్మెల్యేకు ముత్తూట్ ఫైనాన్స్‌తో ఉన్న సంబంధాలు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ సంస్థల్లో ఉన్న ఖాళీలకు ఆయా కాలేజీలో ప్లేస్‌మెంట్‌లకు తరచూ ఆయా కాలేజీల వారు చేసే దినచర్యలో భాగమే అన్నారు. ఢిల్లీలో సుజనా చౌదరి విజయవాడ నగర గల్లీలో ప్రజలకు అందుబాటులో ఉన్నట్లుగా చేసే నాటక ప్రక్రియగా పేర్కొన్నారు. శాసనసభ్యులుగా ప్రభుత్వ రంగ సంస్థల్లో చదువుకున్న నిరుద్యోగులకు ఇప్పించే ఉద్యోగ అవకాశాలు ఏమిటో ప్రత్యక్షంగా తెలపాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులకు శ్వేత పత్రం విడుదల చేసి తద్వారా ఉద్యోగాల భర్తీ చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఉపాధి ప్రభుత్వ శాఖల్లో కల్పించండి కార్పొరేట్ సంస్థల్లో కాదన్నారు. నిరుద్యోగుల్ని కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టొద్దన్నారు. జీవో నెంబర్ 117 ను రద్దు ఎప్పటికి చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. పశ్చిమ నియోజకవర్గంకి ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకై ఆలోచన చేయాలని కోరారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా ప్రయత్నిస్తే విద్యార్థి, నిరుద్యోగుల పక్షాన ఏఐఎస్ఎఫ్ గా చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

'సూపర్ ఎగ్ అండ్ మిల్క్' బిస్కెట్‌ను విడుదల చేసిన ఐటీసీ సన్‌ఫీస్ట్

విశాలాంధ్ర-విజయవాడ: పోషకాహారాన్ని అందించడంలో తమ సహకారాన్ని నొక్కి చెబుతూ,పాలు, గుడ్లను పిల్లలకు మరింత ఆకర్షణీయంగా చేయడంలో ఐటీసీ సన్ ఫీస్ట్ సూపర్ ఎగ్ మిల్క్ బిస్కెట్ ను శుక్రవారం విడుదల చేసింది. దీనిలోని సవాళ్ల పై ఐటీసీ సన్ ఫీస్ట్ వివిధ రంగాలకు చెందిన ప్రముఖ వ్యక్తులతో కూడిన పెద్ద చర్చా కార్యక్రమం నిర్వహించారు. నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ (నెక్) చైర్మన్ మదన్ మోహన్ మైతీ, ఐడీఏ ఈస్ట్ జోన్ వైస్ చైర్మన్ డాక్టర్ దులాల్ చంద్ర సేన్, క్లినికల్ న్యూట్రిషనిస్ట్ లైఫ్ స్టైల్ కన్సల్టెంట్ డాక్టర్ అనన్య భౌమిక్, సెలబ్రిటీ మామ్ కొనినికా బెనర్జీ, నరిషింగ్ స్కూల్స్ సహ వ్యవ స్థాపకులు సీఈఓ అర్చన సిన్హా పాల్గొన్నారు. విటమిన్లు ఏ, డీ,ఈ, ఐరన్ మొద లైన అనేక ఇతర పోషకాలతో కూడిన ప్రోటీన్‌కు మూలం అని వెల్లడించారు. ఈ పరిజ్ఞానం ఆధారంగా గుడ్డు పాల బిస్కెట్ పరంగా పరిశ్రమ అంతరాన్ని అర్థం చేసుకుంటూ, ఐటీసీ సన్‌ఫీస్ట్ తమ తాజా ఉత్పత్తి ఆవిష్కరణ అయిన సన్‌ఫీస్ట్ సూపర్ ఎగ్ అండ్ మిల్క్ బిస్కెట్‌ను 'గుడ్‌నెస్ ఆఫ్ ప్రోటీన్'తో పరి చయం చేసింది. "సూపర్ కాంబో,సూపర్ టేస్టీ" అనే ట్యాగ్‌లైన్,తమ వినియో గదారులకు 'గుడ్ ఫర్ యు' ఉత్పత్తులను అందించడంలో బ్రాండ్ నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ఐటీసీ ఫుడ్స్ బిస్కెట్స్ కేక్స్ క్లస్టర్,సీఈఓ, అలీ హారిస్ షేర్ ఈ సందర్భంగా చెప్పారు. సన్‌ఫీస్ట్ ఎగ్ అండ్ మిల్క్ బిస్కెట్లు దక్షిణ తూర్పు భారతదేశం అంతటా రూ.5,రూ.10, రూ.30.ధరల వద్ద అందుబాటులో ఉంటాయని తెలిపారు.

ఎస్సైగా సుబ్రహ్మణ్యం బాధ్యతలు

విశాలాంధ్ర-కూచిపూడి: ఎస్ఐగా ఎం.సుబ్రహ్మణ్యం శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఆయనను రిలీవైన ఎస్ఐ టి.శ్రీనివాస్‌తో పాటు సిబ్బంది అభినందించారు. ఈ ఏడాది మేలో జరిగిన సార్వత్రిక ఎన్నికల బదిలీలలో భాగంగా ఫిబ్రవరి నెలలో శ్రీనివాస్ కూచిపూడి ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరుగుతున్న బదిలీల భాగంగా అవనిగడ్డ సబ్ డివిజన్ నుంచి నాగాయలంక ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎం.సుబ్రహ్మణ్యం కూచిపూడికి విచ్చేశారు. అలాగే శ్రీనివాస్‌ను వీఆర్‌కు పంపారు.

స్కూల్ విద్యా కమిటీ చైర్మన్‌గా రజని

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలంలో నిర్వహించిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలలో పెదపూడి ఎంపీ యూపీ పాఠశాల చైర్మన్గా మద్దాల రజని, వైస్ చైర్మన్‌గా వీరంకి విజయ కుమారిలను ఎన్నుకున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు ఎన్ శివశంకర్, కె శ్రీలక్ష్మి శుక్రవారం పేర్కొన్నారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పామిరెడ్డి కరుణాకరరెడ్డి అభినందించి ప్రమాణస్వీకారం చేయించారు. అలాగే మంత్రి పాలెం ఎంపీయుపి చైర్మన్‌గా బి నాగ వెంకటేశ్వరమ్మ, వైస్ చైర్మన్‌గా జి నాగబాబు, నిడుమోలు (ఉర్దూ) ఎంపీ యూపీ పాఠశాల అధ్యక్షులుగా పఠాన్ హుస్సేన్ ఖాన్, ఉపాధ్యక్షులుగా డొక్కు సాంబశివరావు ఎన్నికైనారు. ఎన్నికలకు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు సిఆర్పిలు తాతా సమర్పణ రావు, కంచర్ల ఆంజనేయులు, పంది కృష్ణార్జునరావు, చీలి నాగరాజు, సిహెచ్ నాగ హిమజ, చలమలశెట్టి శ్రీమన్నారాయణ సహాయ సహకారాలు అందించారు.

విద్యా కమిటీ ఎన్నికలు ప్రశాంతం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో మొత్తం 63 మండల పరిషత్తు పాఠశాలలు, మరో నాలుగు జడ్పీ ఉన్నత పాఠశాలలు ఉండగా, అన్నింట్లో విద్యా కమిటీ కార్యవర్గం ఏకగ్రీవంగా ముగిసినట్లు అధికారులు తెలిపారు. విస్సన్నపేట జడ్పీ పాఠశాల చైర్మన్‌గా పి.నాగపుల్లా రావు, నరసాపురం జడ్పీకి ఎన్.రామకృష్ణ చైర్మన్లుగా ఎన్నిక య్యారు. పుట్రేల జడ్పీ పాఠశాలకు డి.వెంకటేశ్వరరావు, వేమిరెడ్డి పల్లిలో జి.ముసలయ్య ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు.

విజయవాడ ఘటనపై వైసీపీ నిరసన

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విజయవాడలో అంబేద్కర్ విగ్రహం వద్ద శిలాఫలకం ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ వైసీపీ నేతలు, కార్యకర్తలు శుక్రవారం విస్సన్నపేటలో ఆందోళన చేపట్టారు. దీనిలో భాగంగా స్థానిక మండలపరిషత్తు కార్యాలయం నుంచి ప్రదర్శనగా అంబేద్కర్ సెంటర్‌కు చేరుకుని, అక్కడ అంబేద్కర్‌కు నివాళు లర్పించారు. అనంతరం విగ్రహానికి పాలతో అభిషేకం చేసి, జరిగిన ఘటనపై న్యాయవిచారణ చేయాలని, నిందితులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు బీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ పి.మెర్సీ వన జాక్షి, సర్పంచి ఎస్.నాగమల్లేశ్వరి, పట్టణ పార్టీ అధ్యక్షుడు కుటుంబరావు పాల్గొన్నారు.

డాక్యుమెంట్లు పోయినవి

కొడాలి శరాబంది, తండ్రి : శిఖామణి అను నేను చల్లపల్లి 1వ వార్డు నివాసిని. నేను నా డాక్యుమెంట్ నెంబర్ 2010/1964 గల డాక్యుమెంట్స్ జిరాక్స్ నిమిత్తం చల్లపల్లి తీసుకొని వస్తుండగా మార్గమధ్యంలో పడిపోయినవి. దొరికిన వారు ఈ క్రింది నెంబర్‌కు ఫోన్ చేయగలరు.

కొడాలి శరాబంది, ఫోన్ : 8688989039

చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు : ఎస్ఐ

విశాలాంధ్ర - బంటుమిల్లి : మండల పరిధిలో ఎవ్వరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని బంటుమిల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎ.గణేష్ కుమార్ అన్నారు. గతంలో కృత్తివెన్ను మండలంలో విధులు నిర్వహించిన గణేష్ కుమార్ సార్వత్రిక ఎన్నికల బదిలీలలో ఉయ్యూరు స్టేషనుకు వచ్చారు. ఎన్నికల అనంతరం అక్కడినుండి బంటుమిల్లి పోలీస్ స్టేషనుకు శుక్రవారం బదిలీపై వచ్చి విధినిర్వహణా బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా పాత్రికేయులు ఎస్ఐ దృష్టికి బంటుమిల్లిలో ప్రధాన సమస్య అయిన ట్రాఫిక్ విషయన్ని తెలియజేసారు. ఎస్ఐ మాట్లా డుతూ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, అలాగే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేవారు సిటు బెల్టు పెట్టుకోవాలని అన్నారు. మాదకద్రవ్యాలను అమ్మినా, కొనుగోలు చేసినా, పేకాటలు, కోడిపందాలు నిర్వహించిన ,శాంతి భద్రతల విషయంలో ఎవ్వరైనా విఘాతం కల్పిస్తే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని అన్నారు.

దేవస్థాన ప్రతిష్ఠ వేడుకల్లో ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గుడి వాడ : స్థానిక వాంబే కాలనీలో శ్రీ వరసిద్ధి విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన ప్రతిష్ట వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా విగ్రహ, శిఖర ప్రతిష్ట మహా కుంభాభిషేక పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. దేవస్థాన ప్రతిష్ట పూజల్లో భక్తులతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రథమ పూజ్యుడైన శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన ప్రతిష్ట వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషకరమన్నారు. స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్ర అభివృద్ధి, గుడివాడ అభివృద్ధికి అడ్డుగా ఉన్న విఘ్నాలన్నీ తొలగిపోవాలన్నారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, వార్డ్ టిడిపి నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

బతుకు పోరాటంలో ఆరితేరిన వారు ఆదివాసీలే

విశాలాంధ్ర - చల్లపల్లి : సమాజంలో బతుకు పోరాటంలో ఆరి తేరిన తెగలుగా ఆదివాసీలు సాక్షులుగా ఉంటారని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి సురేష్ బాబు పేర్కొన్నారు. అంతర్జాతీయ ఆదివాసి(గిరిజన) దినోత్సవాన్ని పురిటిగడ్డ గ్రామ గిరిజనలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సురేష్ బాబు మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక సమా జంలో పురాతన కాలపు ఆనవాళ్లుగా గా ఆదివాసి ప్రజలు నిలుస్తారన్నారు. రాష్ట్రంలో విశాఖ మన్యం జిల్లాతో పాటు దేశంలో అనేక రాష్ట్రాలలోని గిరిజన ప్రజలు స్వాతంత్ర ఉద్యమంలో గుర్తించదగ్గ పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పురిటిగడ్డ ప్రభుత్వ పాఠశాలకు ఎస్ఎంసి చైర్మెన్ గా ఎన్నికైన కట్టా కనకదుర్గ ను సురేష్ బాబు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాకి సుకన్య,కె. రమాదేవి,పల్లికొండ హేమలత తదితరులు పాల్గొన్నారు.

12న రంగస్థల రారాజు ఆచంట కాంస్య విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: ప్రముఖ రంగస్థల నటులు, కళారత్న, రంగస్థల రారాజు ఆచంట వెంకటరత్నం నాయుడు కాంస్య విగ్రహావిష్కరణ ఈనెల 12వ తేదీ సోమవారం ఉదయం 10:30 కు తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు కరకమలాలతో జరుగుతుందని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం గాంధీనగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆవిష్కరణ అనంతరం జరిగే సభా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేష్, కొల్లు రవీంద్ర, వంగలపూడి అనిత, సత్యకుమార్ యాదవ్, కొలుసు పార్థసారథి, పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్‌లు విచ్చేస్తున్నారని, విశిష్ట అతిథులుగా నగర, నగరేతర శాసనసభ్యులు విచ్చేస్తున్నారని అదేవిధంగా ప్రత్యేక అతిథులుగా పలు రంగాల ప్రముఖులు దాదాపు 20 మంది విచ్చేస్తున్నారని తెలిపారు. 40 మందికి పైబడి రంగస్థల ప్రముఖులు కూడా అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

విశాలాంధ్ర-పెడన : విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ అందిస్తున్న పాఠ్య పుస్తకాలు నోట్ పుస్తకాలు బ్యాగ్ సక్రమంగా ఉపయోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఆకాంక్షించారు. శుక్రవారం బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులకు కిట్స్ పంపిణీ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఈ కాలేజీ అత్యధిక ఉత్తీర్ణత సాధించిన కళాశాల ప్రస్తుతం విద్యార్థుల అడ్మిషన్స్ తగ్గడం బాధాకరమని కానీ ప్రిన్సిపల్ ఛాలెంజ్ చేశారు. ఈ కళాశాలను రాష్ట్రంలో ఉత్తీర్ణతలో టాప్ త్రి లో ఉంచుతామని అన్నారు దానికి నాయొక్క పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు. రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డ వేణుగోపాలరావు మాట్లాడుతూ విద్యార్థుల అమీ కుటుంబ ఆర్థిక పరిస్థితులను మార్చే విధంగా ఉన్నత ఉద్యోగాలను పొందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పెడన నియోజవర్గ జనసేన పార్టీ నాయకుడు పంచకర్ల సురేష్, ఎంఈఓ వై వి హరినాథ్ బాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ ఖయ్యూం, 1 వ వార్డు కౌన్సిలర్ బళ్ళ పద్మావతి, హై స్కూల్ విద్యా కమిటీ చైర్మెన్ యర్రా. హిమగిరి నాగేంద్రరావు, లైబ్రేరియన్ పేరిశెట్టి నాగ రవి , అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

CHANGE OF NAME

I, BOLEM SUBRAMANYAM (Wrong Name), S/o. BOLEM RAMA RAO, resident of 3-35, Main Road, 4th Ward, Mudunuru, Krishna Dist, A.P. I have Changed my name as BOLEM SUBRAHMANYAM (Actual Name), S/o. BOLEM RAMA RAO, Henceafter my name is Known as BOLEM SUBRAHMANYAM (Actual Name), S/o. BOLEM RAMA RAO, for all purposes.

దస్తావేజు పోయినది

ఆశా తిరత్‌దాస్ జిడిచందని S/o. తిరత్ దాస్, డోర్ నెం.32-9-2ఎ, జి-1, మధవన అపార్ట్మెంట్స్, వెంకటేశ్వరపురం, మొగల్రాజపురం, విజయవాడ, యన్.టి.ఆర్.జిల్లా పేరుపై గల ఒరిజినల్ Doc.No. 235/2003 రు. రీ-సర్వే నెం. 7/12బి, Dt. 27.01.2003 గల డాక్యుమెంట్ ది.25.07.2024న నా యింటి వద్ద నుండి మొగల్రాజపురంకు జిరాక్స్ తీసుకొనుటకు వెళ్ళుచుండగా పోయినది. దొరికిన వారు ఈ క్రింది నెంబరుకు తెలియజేయ ప్రార్థన.

సెల్: 9392102425

రోగులకు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలం భట్ల పెను మర్రుగ్రామ మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొట్టిపాటి వెంకటరావు రెండవ వర్ధంతి సందర్భంగా పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా రోగులకు పండ్లు, రొట్టెలుపంపిణీ చేశారు. కూచిపూడి లోని రవి ప్రకాష్ సిలికానాంధ్ర సంజీవిని సాయి ఆరోగ్య హాస్పిటల్ , శ్రీ లక్ష్మి ప్రథమ చికిత్సా కేంద్రం, మొవ్వ ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం లలోని రోగులకు వీటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాలయం అడ్మినిస్ట్రేటివ్ అధికారి జొన్నలగడ్డ హనుమకుమార్, తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి వీరంకి తులసీదాస్, మాజీ ఎంపీపీ కిలారపు మంగమ్మ, నాయకులు గొట్టిపాటిశ్రీధర్, చలసాని శ్రీనివాసరావు, గొట్టిపాటిఅరుణ్, తరకటూరి నాని, మండవ శ్రీకృష్ణ, మోటుపల్లి బసవయ్య (చిన్న), శీలం బాబురావు, పొట్లూరి బ్రహ్మేశ్వర రావు, వీర్ల నరేష్, యార్లగడ్డ శ్రీనివాసరావు, మేకా విజయ్ బాబు, గొట్టిపాటి మిత్రమండలి పాల్గొన్నారు.

మహేష్‌బాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - గుడివాడ : సూపర్‌స్టార్ ఘట్టమనేని మహేష్‌బాబు జన్మదిన వేడుకలు శుక్రవారం స్థానిక నెహ్రూచౌక్ సమీపంలోని చౌదరి ఎలక్ట్రికల్స్ వద్ద మహేష్ ఫ్యాన్స్ అసోసియేషన్ నాయకులు పంతగాని సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా జనసేన నాయకులు సందు పవన్, వైసిపి నాయకుడు ఘంటా శ్రీను, రాధరంగా మిత్రమండలి అధ్యక్షుడు వడ్డే గిరి, కర్రే నానిలు పాల్గొని మహేష్‌బాబు జన్మదిన కేక్‌ను కట్ చేశారు. అనంతరం అనుపత్రిలో భోజనం, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్‌స్టార్ ఘట్టమనేని మహేశ్‌బాబు చిత్రసీమలో రారాజుగా నిలవాలన్నారు. అభిమానులు ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాన్స్ దూకుడు రాజేష్, వేముల శేఖర్, అనీలు, సునీల్, అబ్బూరి పాండురంగారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

మా క్లయింట్ కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, పోరంకిగ్రామం, గద్దె రామ్ మోహన్ కాలని, శ్రీనివాస నిలయము, డోర్ నంబరు : 2-336 కాపురస్థులు తురుమెళ్ళ రామకృష్ణ గారి ఆదేశానుసారం ఇందు మూలముగా తెలియచేయునది ఏమనగా...

ది.01-08-2024వ తేదీన మా క్లయింట్ గారు ఒరిజినల్ దస్తావేజులు మరియు ఇతర దస్తావేజులను జెరాక్స్ కాపీల కొరకు పాలిక్లినిక్ రోడ్, లలిత జువెల్లెర్స్ వద్ద, పాక ఇడ్లీ సెంటర్ నుండి బెంజ్ సర్కిల్ వద్ద ఉన్న సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు బైకుపై ప్రయాణిస్తుండగా, మా క్లయింట్‌కు సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు నంబరు 8507/2015 రిజిస్టరు కాబడిన ఒరిజినల్ మరియు ఋతర దస్తావేజుల నకళ్లు గల కవరు మార్గములో ఎక్కడో పోయినది. సదరు కవరును పరిసర ప్రాంతాలలో వెతికిననూ ఎక్కడ కనపడలేదు. సదరు దస్తావేజుల గల కవరు ఎవరికైనను దొరికిన యెడల యీ క్రింది చిరునామాకు తీసుకుని వచ్చిన యెడల తగిన బహుమతి ఇవ్వబడును. సదరు ఒరిజినల్ దస్తావేజు నెంబరు 8507/2015 గల దస్తావేజును గానీ, వాటి నకళ్ళను గానీ, ఎవరైనను దుర్వినియోగపరిచిన యెడల మా క్లయింట్ తీసుకును యావత్తు క్రిమినల్ మరియు సివిల్ చర్యలకు బాధ్యులు అగుదురని మరియు ఎవరైనా అట్టి లావాదేవీలు జరిపిన అట్టి లావాదేవీలకు మా క్లయింట్‌కు ఎటువంటి బాధ్యత లేదని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

తూపిలి రవీంద్ర బాబు, న్యాయవాది
నిట్వాలా పాయింట్, డోరు నంబరు: 58-2-18/1, పంటకాలువ రోడ్, మారిస్ స్టెల్లా ఇన్డోర్ ఆడిటోరియం ఎదురు, పటమట, విజయవాడ.
ఫోన్ నెంబర్ : 8121718585

వ్యవసాయ, కార్మిక రంగాలను కాపాడాలి

కిసాన్ మోర్చా, ప్రజా సంఘాల డిమాండ్

విశాలాంధ్ర-మచిలీపట్నం: కార్పొరేట్ కంపెనీల నుండి వ్యవసాయాన్ని కాపాడాలని సీపీఐ నాయకులు మోదు మూడి రామారావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక రేవతి సెంటర్లో కిసాన్ మోర్చా, ప్రజా సంఘాల ఐక్యవేదిక కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని,రైతు ఆత్మహత్యలు లేకుండా చేస్తామని స్వామినాథ కమిషన్ సూచన ప్రకారం పంటలకు మద్దతు ధరలు కల్పిస్తామని బహిరంగ సభలో స్వయంగా ప్రధానమంత్రి మోడీ అన్నారని అన్నారు. కానీ మొత్తం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పేందుకు మూడు వ్యవసాయ నల్ల చట్టాలను చేసి రైతులను నట్టేట ముంచు తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు నల్లచట్టాలు అమలయితే రైతులకు ఇప్పటివరకు ఉన్న కనీస మద్దతు ధర చట్టం పోతుందని మార్కెట్ సంస్థలు కొనుగోలు కూడా లేకుండా పోతాయని ఆయన వెల్లడించారు. ఏఐ టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం ఫిలిప్ మాట్లా డుతూ క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో బడా పెట్టుబడి దారుల నుండి భారతదేశాన్ని వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలని దానికి ప్రజలందరూ ఐక్యంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు తిప్పి కొట్టాలని అన్నారు. రైతు సంఘం కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు మాట్లా డుతూ మూడోసారి అధికారంలో కూర్చున్న బీజేపీ ప్రభుత్వం వికసిత భారత్ అనే పేరుతో మరోసారి ప్రజలను ముంచే ప్రయత్నం చేస్తుందని, కొద్దిమంది బడా పెట్టుబడిదార ులకు ఈ దేశ సంపదను దోచి పెట్టే విధంగా, అశేష ప్రజానీకానికి బడ్జెట్లో కేటాయింపులు లేకుండా ప్రజలను మోసగిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియ సి నియోజకవర్గ కార్యదర్శి ఒంటి పులి లక్ష్మణరావు, ఏఐటీయూసీ నాయకులు యర్రం శెట్టి ఈశ్వరరావు, తురక లక్ష్మయ్య, సిఐటియు కృష్ణాజిల్లా కోశాధికారి బూర. సుబ్రహ్మణ్యం, సిఐటియు నాయకులు సి హెచ్ జయ రావు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సి హెచ్ రాజేష్, సిపిఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.వి. గోపాలరావు, శ్రీనివాస్, కౌలు రైతు సంఘం జిల్లా,బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎండీ యూనస్, రైతు సంఘం నాయకులు ఈడే రామారావు డి సత్యనారాయణ, ఎల్ఐసి రిటైర్డ్ యూని యన్ నాయకులు పి నాగయ్య పాల్గొన్నారు.

ఎస్ఐ శ్రీనివాస్ బదిలీ

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఎస్ఐ గా పనిచేస్తున్న కె.శ్రీనివాస్ ను సంయుక్త బదిలీల్లో భాగంగా నందివాడ స్టేషన్ కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఘంటసాల మండల నుంచి పమిడిముక్కలకు బదిలీ కాగా మండల పరిధిలో పేకాట జూదం అక్రమ మద్యం, గంజాయి విక్రయిస్తున్న వారిపై కఠినంగా చట్టమైన చర్యలు తీసుకున్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తనదైన ముద్ర వేశారు. వీరంకిలాకు సెంటర్లో ఉదయం, సాయంత్రం సమయాల్లో రద్దీగా ఉండి సామాన్య ప్రజలుకు ఇబ్బందులు పడుతున్న సమయంలో ఎస్ఐ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని పలువురు అంటున్నారు. పేకాట రాయుళ్లు గుండెల్లో రైళ్లు పరిగెత్తించారని ప్రజలు అంటున్నారు.

మాజీ ఎంపీపీకి నివాళి

విశాలాంధ్ర-పెదపారుపూడి: టీడీపీ సీనియర్ నేత, పెదపారుపూడి మాజీ ఎంపీపీ కాజా విజయలక్ష్మి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, విజయలక్ష్మి తనయుడు కాజా లక్ష్మీ ప్రసాద్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శుక్రవారం నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కుమార్ రాజా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ కమిటీలో కాజా విజయలక్ష్మి ఒకరని అన్నారు. అప్పటినుండి తన మరణం వరకు ఆ పార్టీలోనే ఉంటూ అనేక రకాలుగా పార్టీకి సేవలు అందించారని వివరిస్తూ గుర్తు చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, పాలడుగు రాణి, నిమ్మగడ్డ సుభద్ర, పార్వతి, పెదపారుపూడి గ్రామ సర్పంచ్ చప్పిడి సమీరా కిషోర్, నత్తావాణి ,కోగంటి చంద్రపాల్ ,పార్లమెంటు నియోజకవర్గం నాయకులు కలపాల కిషోర్, కూచిపూడి సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

ముచ్చింతలలో వైసీపీకి షాక్

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు మండలం లోని ముచ్చింతాల గ్రామానికి చెందిన వైసీపీ నేతలు, కార్యకర్తలు శుక్రవారం బిజెపిలో చేరారు. విజయవాడ బిజెపి జిల్లా క్యాంపు కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ముచ్చింతల వైసిపి నాయకులు మల్లిపాటి జయరామ్ తో పాటు సుమారు 30 మందికి పైగా బిజెపి లో చేరారు.కర్రి బాబి మాజీ ఎంపీటీసీ , గో నెల.శివ , తుంగ కిషోర్ , మడపల్లి కాంతయ్య తదితర కార్యకర్తలు వైసీపీని వీడి బిజెపిలో చేరారు.

అద్భుతమైన మాన్సూన్ ఆఫర్లను ప్రకటించిన గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట: గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్, ఈబ్లూ శ్రేణి ఎలక్ట్రిక్ 2 మరియు 3-వీలర్ల తయారీదారులు, దాని ఈ వీ టూ-వీలర్ శ్రేణి, ఈ బ్లూ ఎఫ్ఈఓ, ఈ బ్లూ ఎఫ్ఈఓ ఎక్స్ పై ప్రత్యేక మాన్సూన్ ఆఫర్ను ప్రకటించిందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. దాని ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలైన శ్రేణి, ఈ బ్లూ ఎఫ్ఈఓ, ఈ బ్లూ ఎఫ్ఈఓ ఎక్స్ ల అసలు ధర 99,999 ఎక్స్-షోరూమ్, కానీ ఇప్పుడు కేవలం 89,999 ఎక్స్-షోరూమ్ వద్ద అందిస్తుందన్నారు. దీనితో కస్టమర్లు ఇప్పుడు 10,000 ప్రత్యేక తగ్గింపును పొందవచ్చన్నారు.

ఈ ఆఫర్ గురించి తన ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ, మిస్టర్ హైదర్ అలీ ఖాన్, సీఈవో %డ% డైరెక్టర్, గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ మాట్లాడుతూ, "గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్లో, మా కస్టమర్లకు స్థిరమైన మరియు వినూత్నమైన మొబిలిటీ సొల్యూషన్లను అందించడమే మా నిబద్ధత అన్నారు. ఈ చొరవ పచ్చటి భవిష్యత్తు వైపు ఒక అడుగు పర్యావరణ అనుకూల రవాణాను ప్రోత్సహించే మా దృష్టికి అనుగుణంగా ఉంటుందన్నారు. ఈ మోడల్లు అన్ని వయస్సుల వర్గాల ప్రయాణికుల అవసరాలను తీర్చడానికి రూపొందించబడ్డాయి, సౌలభ్యం, పనితీరు స్థిరత్వం యొక్క సజావు సమ్మేళనాన్ని అందిస్తాయనీ వివరించారు.

ప్రజా ఆరోగ్య సంరక్షణకు బీపీహెచ్‌యూలు ఉపకరిస్తాయి : యార్లగడ్డ

విశాలాంధ్ర-గన్నవరం: ప్రజల ఆరోగ్య సంరక్షణకు బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్స్ (బి.పి.హెచ్.యు) ఉపయోగపడతాయని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. మండల కేంద్రమైన బాపులపాడు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రూ.50 లక్షల ఖర్చుతో నూతనంగా ఏర్పాటు చేయనున్న బి.పి.హెచ్.యుకు శుక్రవారం ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 22 రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బి.పి.హెచ్.యులు ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. సాధారణంగా లక్ష జనాభా దాటిన పట్టణాలకి ఈ కేంద్రాల మంజూరయ్యాయని ప్రత్యేకించి బాపులపాడులో ఈ కేంద్రం ఏర్పాటు చేయాలని తాను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నా యుడుకు విజ్ఞప్తి చేయగా సాను కూలంగా స్పందించిన అయన ఈ కేంద్రాన్ని మంజూ రు చేశారని చెప్పారు. ఈ కేంద్రంలో రక్త, మూత్ర, కళ్ళే పరీక్షలతోపాటు, ఇతరత్ర వైద్య పరీక్షలు నిర్వ హించేలా అధునాతన లేబరేటరీ ఏర్పాటు చేయడ ంతో పాటు, కీటక శాస్త్రవేత్త ను, పరీక్షలు నిర్వహిం చేందుకు సరిపడా సిబ్బందిని నియమిస్తారన్నారు. నాయకులు దయాల రాజేశ్వరరావు, సుంకర బోస్, వేము లపల్లి శ్రీనివాసరావు, వేగిరెడ్డి పాపారావు, అట్లూరి శ్రీను, దుట్టా శ్రీమన్నారాయణ, మాదల శ్రీను, గుండపనేని ఉమప్రసాద్,గార్లపాటి రాజేశ్వర రావు, వరిగంజి కిషోర్ తదితరులు పాల్గొన్నార్ను.

ప్రధాన డ్రైనేజీ ప్రక్షాళన చేపట్టాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అవనిగడ్డ: పట్టణ ప్రధాన డ్రైనేజీ ప్రక్షాళన చేపట్టినట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం అవనిగడ్డ బస్టాండ్ వద్ద అవనిగడ్డ రోడ్ సైడ్ డ్రైన్ నెంబర్-1 నోటిఫైడ్ డ్రైనేజీ పూడికతీత, ముళ్ళకంప, పిచ్చి మొక్కల తొలగింపు పనులను ఆయన పరిశీలించారు. అటు రైతులకు ఇటు అవనిగడ్డ ప్రజలకు ఉపయోగపడే ఈ డ్రైనేజీని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే చొరవతో చేపట్టిన ఈ పనులను అవనిగడ్డ సబ్ డివిజన్ డ్రైనేజ్ శాఖ ఇంచార్జి డీఈఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు, ఏఈఈ చిరంజీవి పర్యవేక్షించారు.

మోదీ రైతు వ్యతిరేక విధానాలపై నిరసన

విశాలాంధ్ర-తిరువూరు: క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కెఎం), కేంద్ర కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో రైతు, ప్రజా సంఘాల నాయకులు, కార్య కర్తలు తిరువూరు బోసుబొమ్మ బస్టాప్ సెంటర్ లో శుక్ర వారం క్విట్ కార్యక్రమాన్ని నిర్వహించి మోడి ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక విధానాలపై నిరసన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం నల్ల చట్టాలను తీసుకొచ్చి రైతులకు తీవ్రమైన నష్టాన్ని కలిగించారని వ్యవసాయ కార్మిక సంఘం తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్.కే నాగుల్ మీరా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి తిరువూరు నియోజకవర్గ సహాయ కార్యదర్శి మాలపాటి ఉదయ్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు షేక్.సుభాని, అయినాల ముత్తయ్య, బాణాల అశోక్, ఎస్.కె మస్తాన్, పాలకుర్తి సునీల్, సిపిఎం రైతు సంఘం జిల్లా నాయకులు కొమ్మిసాని నాగేశ్వరరావు రెడ్డి సిపిఎం పట్ట ణ కార్యదర్శి నాయకులు పంతంగి శ్రీని వాసరావు, ఏ. రవి, సప్పిడి సురేష్, ఎస్. కె. సత్తార్, కె.వి రత్నం తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అసత్య ప్రచారాన్ని ఖండిస్తున్నాం..

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : నగరంలో బిఆర్.అంబేద్కర్ విగ్రహం పడగొట్టేరు, ఆయన పేరు తీసేశారని వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అసత్య ప్రచారాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి.సురేంద్ర బాబు తెలిపారు. శుక్రవారం బందర్ రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని పరిశీలించి అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాన్ని గాని, పేరుని గాని ఎవరు కనీసం టచ్ కూడా చెయ్యలేదన్నారు. కేవలం దళిత వ్యతిరేకి, పెత్తందారి జగన్ మోహన్ రెడ్డి పేరుని మాత్రమే తొలగించారు. వైసిపి చానల్ ప్రచారం చేస్తూ చెపుతున్నట్లు బాబాసాహెబ్ విగ్రహానికి ఎలాంటి హాని జరగలేదు, ఎలాంటి అవమానం జరగలేదు. అసత్య ప్రచారాలు చెయ్యడం, ప్రతిదీ రాజకీయం చెయ్యడం. వైఎస్ఆర్ పార్టీకి, సాక్షికి అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి అంబేద్కరిస్టు, ప్రజా వాదుల అందరూ కూడా జగన్ మోహన్ రెడ్డి అసత్య ప్రచారాన్ని, నీచమైన రాజకీయాలను గ్రహించాలి అని విజ్ఞప్తి చేస్తూన్నాము. రాష్ట్ర కార్యదర్శి యర్రం సుధీర్, ఫణీంద్ర కుమార్ ఉన్నారు.

అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు..

విశాలాంధ్ర- నందిగామ: లింగాలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వర్షాకాలంలో మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ అంటువ్యాధులు ప్రబలకుండా శుక్రవారం నందిగామ మండలం చందాపురం గ్రామంలో ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. లింగాలపాడు పీహెచ్సీ వైద్యురాలు బేబీ రాణి పర్యవేక్షణలో ఆరోగ్య కేంద్రం హెల్త్ విస్తరణాధికారి ఎం. బిక్షాలు ఆధ్వర్యం లోఅంటువ్యాధులు ప్రబలకుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు, ఆరోగ్య కార్యకర్తలు, జీడి ఎంఎం నర్సింగ్ కళాశాల విద్యార్థులు ఇంటింటి కి వెళ్లి జ్వరాలు వైద్య సమస్యలపై సర్వే నిర్వహించారు.దోమలు అభివృద్ధి చెందకుండా ఇంటి పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని,గాబులు తొట్టెలు,బకెట్లలో నీటిని నిలువ ఉండ కుండా లార్వా అభివృద్ధి చెందకుండా ఎబేటి ద్రావకాన్ని వినియోగించారు. పెద్దవరం, చెరువు కొమ్ము పాలెం లింగాలపాడు ప్రజలకు అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలకు ఆరోగ్య కార్య కర్తలుఅవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఏ నాగేశ్వరావు,ఏ ఎన్ ఎం బి పద్మ వతి, జీడిఎంఎం నర్సింగ్ కళాశాల నర్సింగ్ ట్యూటర్ బిందు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

KVB Karur Vysya Bank

ది కరూర్ వైశ్యా బ్యాంకు లిమిటెడ్

కంకిపాడు బ్రాంచ్, డోర్ నెం.2-104, ట్రావెలర్స్ బంగ్లా దగ్గర, మెయిన్ రోడ్డు, కంకిపాడు, ఆంధ్రప్రదేశ్-521151 ఫోన్: 0866-2822558

బంగారు నగల వేలము ప్రకటన

ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారుడు బంగారు నగలపై మా శాఖలో అప్పు తీసుకొని సకాలంలో తమ బకాయిలు చెల్లించని కారణంగా బ్యాంక్ నిబంధనల ప్రకారం **తేది.23-8-2024 అనగా శుక్రవారం సాయంత్రం 3.00 గం।।లకు** మా బ్రాంచ్ ఆవరణలో వేలం వేసి బాకీలు వసూలు చేసుకొందుమని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

షరతులు నిబంధనలు: 1) వేలంలో పాల్గొనదలచినవారు రూ. 10,000/-లు ధరావత్తు కట్టి వేలంలో పాల్గొనవలెను. 2) హెచ్చు పాటదారుడు మొత్తం సొమ్ము అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 3) నగలు బరువునకు, నాణ్యతకు బ్యాంకు వారి పూచీ ఏమాత్రం లేదు. 4) ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుకొనుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ, వేలం ఆపుటకు గానీ, రద్దు చేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 5) అడ్రస్ నిర్ధారించు ఆధార్ కార్డు కాపీని గానీ, పాన్‌కార్డు కాపీని గానీ జతచేయవలెను. 6) ఈ ఖాతాదారులు ఎవరైననూ మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకముగా తెలియపరచినట్లుగా భావించవలెను. 7) అప్పు వసూలు నోటీసు అందనివారు మరియు నోటీసులు తిరస్కరించినవారు ఈ ప్రకటన తుది నోటీసుగా భావించి వేలం తేదీలోగా సొమ్ము చెల్లించవలెను. 8) జి.ఎస్.టి. వర్తించబడును., 9) ఆన్‌లైన్ బిడ్స్ కూడా స్వీకరించబడును.

ఖాతా నెం.	ఋణగ్రస్తుని పేరు మరియు చిరునామా	ఆభరణముల సంఖ్య	బంగారం బరువు గ్రా।।లో
1462952000017969	వలివాని సురేష్, తండ్రి పోలయ్య, డోర్ నెం. 3-32, కమ్మపల్లె బజార్, కంకిపాడు-521151, కృష్ణాజిల్లా, ఆం.ప్ర.	2	18.7

తేది : 9-8-2024
ప్రదేశం : కంకిపాడు

సం/- అధీకృత అధికారి,
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో మార్మోమ్రోగిన 'క్విట్ కార్పొరేట్'

తాడికొండలో

పెదకాకానిలో

తాడేపల్లిలో

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు, పల్నాడు జిల్లాలో 'క్విట్ కార్పొరేట్' నినాదం మార్మోమ్రోగింది. కేంద్ర కార్మిక, రైతు సంఘాల పిలుపులో భాగంగా గుంటూరు పల్నాడు జిల్లాల్లోని కార్మిక, రైతు సంఘాలు పెద్దఎత్తున నిరసనలు తెలియజేశాయి. కేంద్ర సంస్థల కార్యాలయాల వద్ద, ఆయా ప్రాంతాల ప్రధాన కూడళ్లల్లో ఎర్రజెండాలు చేతబూని కేంద్రంలోని మోదీ ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై మండిపడ్డాయి. లక్షల కోట్ల సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశాయి. గుంటూరు నగరం శంకర్‌విలాస్ సెంటర్‌లో జరిగిన నిరసన కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణ మూర్తి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చల శివాజీ, రైతు కూలి సంఘం జిల్లా నాయకులు ఉల్లిగడ్డ నాగేశ్వరరావులు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తూ లక్షల కోట్ల సంపదను వారికి దోచిపెడుతుందని విమర్శించారు. కేంద్రప్రభుత్వం తీసుకు వచ్చిన బడ్జెట్ కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని, దీనిని వ్యతిరేకిస్తూ ప్రజా బడ్జెట్ కోసం పోరా టాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఏఐటీ యూసీ నగర అధ్యక్షులు రావుల అంజిబాబు, సీఐటీయూ పశ్చిమ కమిటీ ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమ ంలో ఏరువాక రైతు సంఘం నాయకులు వేల్పూరి నాగేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్య దర్శి మేడా హనుమంతరావు, ఉపాధ్యక్షులు కోట మాల్యాద్రి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, సీఐటీయూ తూర్పు కమిటీ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు, ఎస్‌కే కాశీం వలి, ఎస్‌కే షకీలా పాల్గొన్నారు.

తాడికొండలో: దేశానికి గుప్పెడు అన్నం పెట్టే రైతుల ప్రయోజనాలను తుంగలో తొక్కి కార్పొరేట్ శక్తులకు ప్రధాని మోదీ ఊడిగం చేస్తున్నారని రైతు సంఘాలు మండిపడ్డాయి. కేంద్ర ప్రభుత్వ విధానా లను నిరసిస్తూ శుక్రవారం నియోజకవర్గ కేంద్ర మైన తాడికొండ పోస్టాఫీస్ వద్ద ఆందోళన చేప ట్టారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమీషన్ సిఫార్సు లను అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ నాయ కులు ముప్పాళ్ళ శివశంకర్ రావు, రామినేని నరసింహ రావు, చింతల భాస్కర రావు, బానావత్ భద్రయ్య, జోషి, కె.పూర్ణయ్య, రైతులు పాల్గొన్నారు.

పెదకాకానిలో: పెదకాకాని ఎన్టీఆర్ ధర్నా చౌక్‌లో రైతు, కార్మిక సంఘాల క్విట్ కార్పొరేట్ కార్యక్ర మాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి సీఐటీయూ నాయకులు నన్నపనేని శివాజీ అధ్యక్షత వహించగా రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం(ఏఐటీయూసీ) అధ్యక్షులు పుప్పాల సత్య నారాయణ, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్య దర్శి పాశం రామారావులు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడచిన పది సంవత్సరాలలో కార్మిక సంఘాలు దశాబ్దాల కాలం పాటు పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చిందన్నారు. కార్మికులకు అన్యాయం చేసి దేశంలో లాభదాయకమైన ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తుందన్నారు. 33 మంది యువజన విద్యార్థుల బలిదానాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను కూడా ప్రైవేటీకరించేందుకు ఈ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గ్రామ కార్యదర్శి పాటిబండ్ల డేవిడ్‌రాజు, దర్శి లింగారావు, రామిశెట్టి శ్రీనివాస రావు, బట్టు నాగేశ్వర రావు, నౌడు సత్యనారాయణ, కొంతాల వెంకటేశ్వర రావు, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

తాడేపల్లిలో: వ్యవసాయ రంగాన్ని, దేశ సంపదను కాపాడుకునేందుకే క్విట్ కార్పొరేట్ కార్యక్రమం అని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య అన్నారు. శుక్రవారం ఎంట ఎంసీ పరిధి ఉండవల్లి సెంటర్‌లో ఆల్ ఇండియా కిసాన్ రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, వివిధ ప్రజా సంఘాల భాగస్వామ్యంతో క్విట్ కార్పొరేట్ నిరసన, ప్రదర్శన కార్యక్రమాన్ని రైతు సంఘం నాయకులు నిర్వహించారు. రైతు సంఘం తాడేపల్లి మండల అధ్యక్షులు ఎం.శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కృష్ణయ్య మాట్లాడుతూ 2014లో అధికారం లోకి వచ్చే ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, స్వామి నాథన్ కమీషన్ సిఫారసుల ప్రకారం మద్దతు ధర కల్పిస్తా మని అనేక సభలలో స్వయంగా చెప్పి, మాట తప్పారన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకర రావు, ఏఐటీయూసీ నాయకులు తుడిమెల్ల వెంకట య్య, సీఐటీయూ తాడేపల్లి పట్టణ నాయకులు వేముల దుర్గారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, దొంతిరెడ్డి విజయభాస్కరరెడ్డి, వీర స్వామి, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుసంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, ప్రజానాట్య మండలి నాయకులు ఆర్‌వీ రాఘవయ్య, కె.కరుణా కర్, రైతు సంఘం నాయకులు అమ్మిశెట్టి రామారావు, పాల్గొన్నారు.

ఉద్యోగులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలి



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులను రేషనలైజేషన్ చేసే ముందు ప్రతి డిపార్ట్‌మెంట్ నుంచి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఏ)గుంటూరు జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌భాషా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మెడికల్ కళాశాలలో ఉన్న ఏపీ జీఈఏ జిల్లా కార్యాలయం నందు జిల్లా కార్యవర్గ సమావేశం శు క్రవారం జరిగింది. ఈ సందర్భంగా చాంద్‌భాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే సుమారు లక్షల 50 వేల మంది గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు సంబంధించిన రేషనలైజేషన్ ప్రక్రియకు ముందు ప్రతి శాఖ నుంచి స్పష్టమైన మార్గదర్శకాలు తీసుకొని ఇప్పుడు విధులు నిర్వహిస్తున్న గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సీనియారిటీని కూడా పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వాళ్లకు పదోన్నతుల విషయంలో స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని, అలాగే వేతన సంరక్షణకు సంబంధించిన విషయంలో కూడా మార్గదర్శకాలు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయాలన్నింటినీ ఆగస్టు 11న జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శివారెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కరీముల్లా షాఖాదరి, నగరశాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు, మహిళ విభాగం జిల్లా కార్యదర్శి మిత్రాదేవి, సహాధ్యక్షురాలు హేమలత, నగరశాఖ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆశా సజిని, సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నాగరాజు, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు కోటా సాహెబ్, రాధాకృష్ణ, రత్తయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాదర్బార్'కు విన్నపాల వెల్లువ

విశాలాంధ్ర-తాడేపల్లి : ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్న విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ 'ప్రజాదర్బార్'కు విన్నపాలు కొనసాగు తూనే ఉన్నాయి. ఉండవల్లిలోని నివాసంలో 23వ రోజు ప్రజా దర్బార్‌కు మంగ ళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ప్రతిఒక్కరి విజ్ఞప్తు లను స్వీకరించిన మంత్రి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయా సమస్యలను శాఖల వారీగా విభజించి పరిష్కరించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

విశాలాంధ్ర-తెనాలి : దళిత బహుజన రిసోర్స్‌సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆదివాసి దినోత్సవ కార్య క్రమం తెనాలి ఎడ్లలింగయ్య కాలనీ నందు నిర్వహిం చారు. ముఖ్య అతిథులుగా అడ్వకేట్ కెసిన్ బసవయ్య, రవిరాజా, సాంబశివ రావులు పాల్గొన్నారు. బసవయ్య మాట్లాడుతూ 1992 ఆగస్టు 9 అటవీ వనరుల హక్కులకు సంబంధించి వారి సమస్యలపై 26 మంది స్వత ంత్ర మానవ హక్కుల మేధావులతో వర్కింగ్ గ్రూపుల సమావేశాన్ని జరిపిందని, 140 దేశాల ప్రతినిధులు పాల్గొని ఆదివాసుల కోసం కూడా ఒకరోజు ఉండాలని ఐక్యరాజ్య సమితిని కమిటీ కోరగా ఆదివాసుల సంరక్షణ చట్టాలకు ఆమోదం తెలిపింది. 1992 నుండి 10 సంవత్సరాలపాటు ప్రపంచవ్యాప్తంగా తిరిగి ఆదివాసుల సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి, 1994 నుండి 2014వరకు ఆది వాసుల అభివృద్ధి కాలంగా పరిగణించందన్నారు. కార్యక్రమంలో రమేష్, రాజశేఖర్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

హోటల్స్‌పై పర్యవేక్షణ, తనిఖీలు ఎక్కడ?

విశాలాంధ్ర-మంగళగిరి : హోటల్స్‌పై ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పర్య వేక్షణ, తనిఖీలు లేకపోవటం వలన యజమానులు ఇష్టాను సారంగా వ్యవహరి స్తున్నారని వినియోగదారులు విమర్శలు చేస్తున్నారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్స్, శానిటరీ ఇన్‌స్పెక్టర్స్ ఎప్పటికప్పుడు హోటల్స్‌పై తనిఖీలు చేస్తూ ఆహార పదార్థాలు పరిశుభ్రంగా, నాణ్యంగా ఉన్నాయా లేదా పరిశీలించి చట్ట ప్రకారం ఉన్నాయా లేవా నిర్ధారించి యజమానుల పై తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు కూడా హోటల్స్ పరిశుభ్రంగా ఉన్నాయా లేవా వినియోగదారులు ఇబ్బం దులు పడుతున్నారా లేదా అని తనిఖీలు చేయాల్సిన అవసరం ఉంది. ఎక్కడ మచ్చుకైనా తనిఖీలు చేసినట్లు దాఖలాలు లేవని నగర పౌరులు అంటు న్నారు. పరిశుభ్రమైన నాణ్యమైన ఆహారం అందించాల్సి ఉంది. ధరల పట్టికలు ఎప్పటికప్పుడు కస్టమర్లకు కనిపించే విధంగా ఉండాలి. ప్రస్తుత సీజన్‌లో కల్తీ ఆహారం, కలుషిత నీరు సేవించి జబ్బుల బారినపడుతున్న విషయం విధితమే.

శాటిలైట్ లాంచింగ్ ఒక అద్భుత ప్రక్రియ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : శాటిలైట్ లాంచింగ్ అనేది ఒక అద్భుత ప్రక్రియ అని శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ మాజీ డైరెక్టర్, చంద్రయాన్-1 మిషన్ డైరెక్టర్, విజ్ఞాన్స్ యూనివర్సిటీ మాజీ వైస్ చాన్స్ లర్, పద్మశ్రీ డాక్టర్ ఎంవైఎస్ ప్రసాద్ అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని 'శాటిలైట్ లాంచింగ్' అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన పద్మశ్రీ డాక్టర్ ఎంవైఎస్ ప్రసాద్ విద్యార్థులతో మాట్లాడుతూ వివిధ రకాల పీఎస్ఎల్‌వీ, జీఎస్ఎల్‌వీ శాటిలైట్ లాంచింగ్ సందర్భాల్లో అనుసరించే విధానాలను, పద్ధతులను వివరించారు. శాటిలైట్ లాంచింగ్ చేయడానికి ముందు, నిర్ణీత కక్ష్యలోకి వెళ్లడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేసారు. శాటిలైట్‌లో ఏయే రకమైన విడి భాగాలను అమరుస్తారు? వాటి బరువులు, వాటి లక్ష్యాలేమిటో విద్యార్థులతో పంచుకున్నారు. వివిధ ఇంజనీరింగ్ విభాగాలైనటువంటి స్పేస్ స్పెసిఫికేషన్స్ విద్యార్థులు ఎలా వినియోగించాలో తెలియజేసారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగ భూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేత

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు హరిత గోల్డ్ లైన్స్ క్లబ్ ఆధ్వర్య ంలో ప్రెసిడెంట్ చెన్నుపాటి దుర్గాప్రసాద్, ట్రెజరర్ లక్ష్మీ సహదేవరావు, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ తక్కెళ్ళపాటి సాంబశివరావు, గ్రేటర్ కమ్యూనిటీ చైర్మన్ కారంశెట్టి రామ నాగేశ్వర రావు, మెడికల్ చైర్మన్ బొగ్గవరపు సుబ్బారావు, మార్కెటింగ్ చైర్మన్ కొమ్మాలపాటి శ్రీనివాసరావు (కెవిఎస్‌ఆర్), నల్లమోతి రామారావు, వైస్ ప్రెసిడెంట్ కూనిశెట్టి సుధీర్ బాబు, షేక్ రెహమాన్, చెన్నుపాటి కళ్యాణ్, శ్రీనివాస్ బందారుపల్లిలోని ఎంపీ యూపీ స్కూలు విద్యార్థులకు నోట్‌బుక్స్, బుక్స్, జామెంట్రీబాక్స్‌లు, స్టేషనరీ అందజేశారు.

సికింద్రాబాద్ ప్యాసింజర్‌కు హాల్ట్ కల్పించాలి: అరసం, సీపీఐ

విశాలాంధ్ర-పెదకూరపాడు : రేపల్లె నుంచి సికింద్రాబాద్ వెళ్లే ప్యాసింజర్ రైలుకు పెదకూరపాడులో హల్ట్ కల్పించాలని అరసం రాష్ట్ర కార్యదర్శి కె.శరచ్చంద్ర జ్యోతిశ్రీ, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు, రైతు సంఘం సహాయ కార్యదర్శి దర్శి శేషారావు కోరుతూ సంతకాల సేకరణ చేపట్టారు. శుక్రవారం వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెదకూరపాడు, 75 తాళ్లూరులో ఉద్యమంలా సంతకాల కార్యక్రమం నిర్వహించారు. దీనికి సామాన్య ప్రజల నుంచి వ్యాపారులు దాకా, కార్మికుల నుంచి కర్షకులు దాకా, ప్రైవేటు ఉద్యోగుల నుంచి ప్రభుత్వ ఉద్యోగుల దాకా పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. రేపల్లె-సికింద్రాబాద్ ప్యాసింజర్ రైలు పెదకూరపాడులో గతంలో హాల్ట్ ఉండేదని గుర్తుచేశారు. ప్రస్తుతం ఆ రైలు పెదకూరపాడులో హల్ట్ ఎత్తివేశారు. రైల్వే రికార్డులు ప్రకారం పెదకూరపాడు రైల్వే స్టేషన్ నుంచి సికింద్రాబాద్‌కు రోజుకు సగటున 125 మంది ప్రయాణించినట్లు తెలుస్తుంది. మరలా ఆ ట్రైన్‌కి హాల్ట్ కల్పించాలని, పల్నాడు ఎక్స్‌ప్రెస్‌ను కూడా నిలుపుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీ యూసీ నియోజకవర్గ నాయకులు నాగుల్ మీరా, కడియాల శ్రీనివాసరావు, అత్తిమల కృష్ణ, వెంకటేశ్వరరావు, జెన్నిపాల కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

ఎస్సైగా బీవీ కృష్ణారావు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-నూజెండ్ల : వినుకొండ పట్టణంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీలలో భాగంగా ఐనవోలు పోలీస్ స్టేషన్‌కు ఎస్సైగా శుక్రవారం బీవీ కృష్ణారావు బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

KALLAM TEXTILES LIMITED

(Formerly Known as "Kallam Spinning Mills Limited")

CIN-L18100AP1992PLC013860

Chowdavaram, GUNTUR - 522 019. A.P., INDIA

Ph: 0863 - 2344016, Fax: 0863-2344000, E-mail: corp@kallamtextiles.in

GSTIN: 37AAACK9363M1ZY

Dear Shareholder(s),

Subject: Transfer of Dividend and respective equity shares of the company in case of Unclaimed Dividend in previous 7 (seven) consecutive years to Investor Education and Protection Fund (IEPF).

As our long term valued Shareholder, we would like to inform you that in terms of the provisions of Section 124(5) and other applicable provisions of the Companies Act, 2013 ("the Act") and the Rules framed there under [including any amendment(s) / modification(s) / re-enactment(s) thereof], all Unpaid / Unclaimed Dividend for a period of 7 (seven) consecutive years, are required to be transferred by the Company to the Investor Education and Protection Fund (IEPF) established by the Central Government. Further, Section 124(6) of the Act, read with Investor Education and Protection Fund Authority (Accounting, Audit, Transfer and Refund) Rules, 2016 ("the said Rules") require that all Shares in respect of which Dividend has not been paid or claimed for 7 (seven) consecutive years or more, shall also be transferred by the Company to IEPF. Full details of such Unclaimed Dividends are updated by the Company on the website of Ministry of Corporate Affairs (MCA) and on the website of the Company at www.ksml.in. Accordingly, the Company is required to transfer to IEPF authority, of all the Equity Shares along with dividend against which the Dividend for the Financial Year 2016-17 has remained Unclaimed / Unpaid for seven years. Hence the company has to transfer the above said dividend and respective shares upon completion of 7 (seven) years since declaration of dividend in the F.Y 2016-17 i.e., by **Monday, 4th November, 2024** to IEPF. Our records indicate that Dividend against Equity Shares held in your name has remained Unpaid/Unclaimed.

You are therefore requested, to claim the Unpaid / Unclaimed Dividend due to you by making an application as per attached enclosure immediately to Bigshare Services Private Limited, Registrar and Share Transfer Agents, on or before due date, preferably by **Thursday, 31st October, 2024**. You are requested to note that if the Dividend amounts are not claimed by **Monday, 4th November, 2024**,, or such other date, as may be applicable under the law, the Company will be compelled to transfer the Dividend along with respective Equity Shares (whether held in physical or electronic form) to IEPF, without any further notice, by following the due process according to the said Rules, which is provided in the said rules, which is under:-

(1) If you hold Equity Shares in physical form: Duplicate Share Certificate(s) will be issued and Equity Shares will be transferred to IEPF. The Original Share Certificate(s) which is registered in your name and is / are held by you will stand cancelled and be deemed non-negotiable.

(2) If you hold Equity Shares in electronic form: Your Demat Account will be debited for the Equity Shares liable to be transferred to IEPF.

However, after the transfer of Equity Shares to IEPF, you may claim from IEPF authority, both Unclaimed Dividend amount(s) and the Equity Shares, by making an online application in the prescribed e-Form IEPF-5 and by sending physical copy of the same duly signed (as per registered specimen signature) along with requisite documents enumerated in the said e-Form IEPF-5 to the Nodal Officer of the Company at its Registered Office for verification of the claim or to Bigshare Services Private Limited, Registrar and Share Transfer Agents of the Company, for verification of your claim.We shall send a verification report to IEPF for refund of Unclaimed Dividend amount(s) and transfer of the Equity Shares back to the credit of the concerned Shareholder. The said Rules and the Application Form (e-Form IEPF-5), as prescribed by the MCA for claiming back the Equity Shares / Unpaid Dividend(s) are available on the website of MCA at www.iepf.gov.in. Please note that no claim shall lie against the Company in respect of Unclaimed Dividend(s) and Equity Shares transferred to IEPF in terms of the said Rules. You are requested to take immediate necessary action, in order to avoid getting your Equity Shares compulsorily transferred to IEPF.

For Kallam Textiles Limited,
Sd/- Golagani Ramesh Kumar
(Company Secretary & Compliance Officer)

Date : 09-08-2024
Place: Guntur

క్విట్ కార్పొరేట్ నిరసనలు

నూజెండ్లలో

పిడుగురాళ్లలో

చిలకలూరిపేటలో

విశాలాంధ్ర-నరసరావుపేట : వ్యవసాయ రంగాన్ని దెబ్బతీస్తున్న కార్పొరేట్లను తరిమికొట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కామినేని రామారావు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.శివ కుమారి పిలుపునిచ్చారు. రైతు, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో క్విట్ ఇండియా స్ఫూర్తితో 'క్విట్ కార్పోరేట్' అనే నినాదంతో శుక్రవారం నరసరావుపేటలోని పోస్టల్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేప ట్టారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లా డుతూ వ్యవసాయంతో పాటు వ్యవసాయ అను బంధ రంగాల్లోకి ఆదానీ, అంబానీ తదితర కార్పొరేట్ కంపెనీలు విత్తన, పురుగు మందుల వ్యాపారాన్ని హస్తగతం చేసుకొని రైతన్న నడ్డివిరుస్తున్నారని విమర్శించారు. సమృద్ధిగా ఉన్న పాడి పరిశ్రమను అమూల్ సంస్థకు అప్పజెప్పాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తుందని, దీనివల్ల మొత్తం పాడిపరిశ్రమ అతలాకుతలమవుతుందన్నారు. రైతుల రుణాలు మాఫీ చేస్తే ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమవుతుందని చెప్పే పాలకులు, కార్పొరేట్ కంపెనీలకు రూ.14.50 లక్షల కోట్లు ఎందుకు రద్దు చేశారని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడానికి స్వామినాథన్ సిఫార్సుల మేరకు మద్దతు ధరల చట్టం చేయాలని, కేరళ తరహా రుణ విమోచన చట్టాన్ని చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ ఏజెంట్స్ యూనియన్ నాయకులు నబీ బాజీ, షేక్ సిలార్, కోండ్రు ఆంజనేయులు, ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, షేక్ మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

నూజెండ్లలో: కార్పొరేట్ కబంధ హస్తాల నుంచి వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము అన్నారు. క్విట్ ఇండియా జరిగిన రోజుకి గుర్తుగా జాతీయ రైతు సంఘాల సమన్వయ సమితి, రైతు సంఘాల పిలుపు మేరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లా డుతూ 2014న ఎన్నికల ప్రచారంలో నరేంద్ర మోదీ రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, రైతు ఆత్మహత్యలను నివారిస్తానని చెప్పి గద్దెనెక్కిన నరేంద్ర మోదీ నేటికి కూడా రైతులకు మేలు చేయకపోగా రైతుల నడ్డి విరిచే రైతువ్యతిరేక మూడు వ్యవసాయ నల్ల చట్టాల్ని తెచ్చి రైతుల మెడకు ఉరితాళ్ళు తగిలించాలని చూశారని అన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు దేవుడెరుగు రైతులు వాడే ఎరువులు ధరలు రెట్టింపై రైతుల ఆత్మహత్యలు రెట్టింపు అయ్యాయని అన్నారు. కార్యక్రమంలో రైతు నాయకులు మల్లేష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, నాగయ్య, మల్లికార్జున, గురువారెడ్డి, హనుమంత రావు పాల్గొన్నారు.

పిడుగురాళ్లలో: కేంద్ర ప్రభుత్వం అవలంబించే కార్పొరేట్ విధానాలకు నిరసనగా క్విట్ ఇండియా దే స్ఫూర్తితో శుక్రవారం పిడుగురాళ్లలో ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో క్విట్ కార్పొరేట్ అనే నినాదంతో స్టేట్ బ్యాంక్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీఐటీయూ మండల కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా రైతు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పెద్ద పెద్ద కార్పొరేటర్లకు లాభాలు చేకూర్చే విధంగా వ్యవసాయ రంగాన్ని అప్పచెప్పే పనికి పూనుకుంద న్నారు. ఈ కార్యక్రమంలో దేవుళ్ళ భూలక్ష్మి వెంకటేశ్వ రమ్మ, మీసాల జయరాజు, యలమల శ్రీనివాసరావు, మండేపల్లి శ్రీను, రమేష్, కొండారెడ్డి చెన్నయ్య, కృష్ణ, చిన్నం పుల్లారావు, పాల్గొన్నారు.

చిలకలూరిపేటలో: కేంద్రంలో క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభమైన రోజును పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ విధానాలకు నిరసనగా ఏఐటీయూసీ, సీఐటీయూ, ఏఐకేఎస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సంయుక్త పిలుపుమేరకు 'క్విట్ కార్పొరేట్' పేరుతో శుక్రవారం స్థానిక ఎన్ఆర్‌టీ సెంటర్‌లో గల అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు తాళ్లూరి బాబూరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజలు స్వాతంత్రోద్యమ కాలంలో కోరుకున్నది కార్పొరేట్ రాజ్యం కాదని, ప్రజారాజ్యం కావాలని, సమ సమాజం కావాలని కోరుకున్నారని అన్నారు. అంతేకాకుండా కార్మిక కర్షక అన్ని వర్గాల వారి జీవితాలు బాగుపడాలన్నదే ప్రధాన ఉద్దేశంగా ఆ రోజున ఉద్యమం చేశార న్నారు. కానీ ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ రంగానికి దోచిపెడుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌలు రైతుల సంఘం అధ్యక్షులు వై.రాధాకృష్ణ, నల్లమల రైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు, సీఐటీయూ మండల కన్వీనర్ పేరుబోయిన వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షుడు పేలూరి రామారావు, టి.ప్రతాప్ రెడ్డి, కోటనాయక్, సాతులూరి లూథర్, జె.రాజశేఖర్, పి.భారతి, జి.సావిత్రి, దుర్గా భాయ్, ఏసీఐటీయూ, రైతు నాయకులు చౌటుపల్లి నాగేశ్వరరావు, లక్ష్మాధికారి తదితరులు పాల్గొన్నారు.

కార్పోరేట్ శక్తులను తరిమికొడదాం వ్యవసాయాన్ని కాపాడుకుందాం

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము

విశాలాంధ్ర- వినుకొండ : ఆగస్టు 9వ తేదీన క్విట్ ఇండియా జరిగిన రోజు ఈ సందర్భంగా జాతీయ రైతు సంఘాల సమన్వయ సమితి దేశ వ్యాప్తంగా రైతు సంఘాలు ఆగస్టు 9న కేంద్ర ప్రభుత్వానికి వ్యతి రేకంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా వినుకొండలోని శివయ్య స్తూపం సెంటర్ లో నిరసన కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము మాట్లాడుతూ 2014 వ సంవత్సరం ఎన్నికల ప్రచారంలో నరేంద్ర మోడీ, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడి దారీ వర్గానికి చెందిందని, దేశ సంపదంత తమ అనుచరులకు కట్టబెడుతుందని మేము అధికారంలోకి వస్తే రైతులకు పెద్దపీట వేస్తామని రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని మనదేశంలో జరుగుతున్న రైతు ఆత్మహత్యలను నివారిస్తానని అని చెప్పి గద్దెనెక్కిన నరేంద్ర మోడీ రైతులకు ఏమాత్రం మేలు చేయకపోగా రైతుల నడ్డివిరిచే రైతు వ్యతిరేక మూడు వ్యవసాయ నల్ల చట్టాల్ని తెచ్చి రైతుల మెడకు ఉరితాళ్ళు తగిలించాలని, చూస్తే దాని పసిగట్టిన జాతీయ రైతు సంఘాల సమన్వయ సమితి 13 నెలల పాటు మన దేశ రాజధాని ఢిల్లీని వేదికగా చేసుకొని వేలాది మంది రైతులు ప్రాణాలను పణంగా పెట్టి అక్కడే ఉండి చలిని ఎండని వానని లెక్కచేయకుండా రైతుల ప్రాణాలను అర్పించిన సంగతి ప్రపంచానికే తెలుసు తమ ప్రభుత్వం పై ప్రపంచ వ్యాప్తంగా వ్యతిరేకత రావటంతో రైతుల పోరాటానికి ప్రపంచ వ్యాప్తంగా మద్దతు పెరుగుతుండడంతో తప్పనిసరి నరేంద్ర మోడీ వెనక్కి తగ్గి జాతికి క్షమాపణ చెప్పి మూడు వ్యవసాయ నల్ల చట్టా లను వెనక్కి తీసుకుంటున్నాను అని చెప్పినా సంగతి అందరికీ తెలిసింది. రైతు నాయకులు వెని గళ్ళ బాలాజీ, పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, రాయబారం వందనం, కొప్పరపు మల్లికార్జునరావు, నర్రా వెంకట రత్నం, నరసింహనాయక్, బాలు, కొండలు, పొట్లూరు వెంకటే శ్వర్లు, కేసరి రమణ, కాశమ్మ, జాన య్య, రామాంజనేయులు, శివయ్య, మహే శ్వర రావు, రైతు నాయకులు పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినిని అభినందించిన కలెక్టర్

విశాలాంధ్ర-విజయపురిసౌత్: మాచర్ల మండలం ఎత్తిపోతల లోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని ఏ.లావణ్య ఈ ఏడాది పదవ తరగతిలో 536 మార్కులు సాధించి పల్నాడు జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో రెండవ స్థానంలో నిలిచింది. శుక్రవారం నరసరావుపేటలో జిల్లా కలెక్టర్ అరుణ్ కుమార్ విద్యార్థిని లావణ్య ను అభినందించి, మెమెంటో ను అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ జి.దుర్గా భవాని మాట్లాడుతూ ఎత్తిపోతల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో ఉత్తమ విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థిని లావణ్యను అభినందించారు.

ఆదివాసీలకు ప్రత్యేక హక్కులు కల్పించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వేల సంవత్సరాల నుంచి అడవిని నమ్ముకొని జీవిస్తున్న ఆదివాసి తెగలకు సంపూర్ణ హక్కులు కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం చట్టం రూపొందించాలని బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సాదు మాల్యాద్రి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అరండల్ పేటలోని భీమ్ భారత్ కార్యాలయంలో 'అంతర్జాతీయ ఆదివాసి హక్కుల దినోత్సవ' సభ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా సాదు మాల్యాద్రి మాట్లాడుతూ ఆదివాసి సామాజిక, సాంస్కృతిక, రాజకీయ జీవన విధానం దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తు ందని దుయ్యబట్టారు. ఆదివాసిలకు అడవిపై ప్రత్యేక రక్షణ కల్పించి వారి హక్కులను శాసనబద్ధం చేయాలని, ఆదివాసీలు చేసిన పోరాటాల ఫలితంగా మరికొన్ని హక్కులు సంక్రమించినట్లు తెలిపారు. అయినా వీరు ఎలాంటి అభివృద్ధికి నోసుకోకుండా ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురవుతునే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భీమ్ భారత రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్, పాటిబండ్ల కోటేశ్వరరావు శిఖా సురేష్, సీ.హెచ్.కోటేశ్వరమ్మ, రావినూతల కమల కుమారి, తదితరులు పాల్గొన్నారు.

క్వారీ గుంతలో పడ్డ యువకుడి మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : రెండు రోజుల క్రితం క్వారీ గుంతలో పడి గల్లంతైన యువకుడి మృతదేహం ఎట్టకేలకు గురు వారం రాత్రి 11 గంటల ప్రాంతంలో ఎన్డీ ఆర్ఎఫ్ బృందాలు వెలికితీసాయి. పోలీస్ తెలిపిన వివరాలు ప్రకారం పట్టణం లోని శ్రీనివాస నగర్ కాలనీకి చెందిన నాయిని హనుమంత రావు(38) తన మిత్రులతో కలిసి మంగళవారం అర్ధరాత్రి 1 గంట ప్రాంతంలో అద్దంకి నార్కట్ పల్లి హైవే దగ్గరి దాబాలో అల్పాహారం చేయటానికి వెళ్లినట్లు తెలిసింది. అదే సమ యంలో విధి నిర్వహణలో భాగంగా పోలీసులు సైరన్ మ్రోగించుకుంటూ దాబా దగ్గరకు వెళ్లినట్లు తెలిపారు. 12 గంటల సమయం దాటిన దాబా మూసి వేయకపోవ డంతో హోటల్ యజమానిని పోలీసులు ప్రశ్ని స్తున్న సమ యంలో భయపడిన హనుమంతురావు అతని మిత్రులు, హోటల్ కార్మికులు భయపడి హోటల్ వెనుక వైపుకు పరుగులు తీసినట్లు తెలిపారు. చీకటిగా ఉండటం దారి తెలియక హనుమంతరావు క్వారీ గుంతలో జారిపోయినట్లు తెలిపారు. రెండు రోజులుగా గజఈత గాళ్ళు ఎన్డీఆర్ఎఫ్ బృందం శ్రమించి ఎట్టకేలకు గురువారం రాత్రి 11 గంటల ప్రాంతంలో మృతదేహాన్ని వెలికితీసి నట్లు తెలిపారు. గురజాల డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ వెంకటరావు దగ్గరుండి పర్యవేక్షించారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిపారు. శవ పంచ నామా నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు మృతదేహాన్ని తరలించనున్నట్లు సీఐ తెలిపారు.

మహేష్ బాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-నరసరావుపేట: స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో గల లూథరన్ అంధుల పాఠశాలలోని ఆవరణలో టౌన్ వైడ్ సూపర్ స్టార్ కృష్ణ-మహేష్ బాబు యువశక్తి పట్టణ అధ్యక్షుడు ఎండి ఫారూఖ్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం యూనివర్సల్ సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ బులియన్ మర్చెంట్ రాష్ట్ర అధ్యక్షులు కపలవాయి విజయకుమార్ పాల్గొని ముందుగా కేక్ కట్ చేసి పాఠశాలలోని విద్యార్థులకు పంచిపెట్టారు. అనంతరం అభిమానులు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పి.వెంకటరావు, బి.కొండాలరావు, కుక్కల పౌలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక, ఉల్లాసం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదపడతాయని, క్రీడా స్ఫూర్తితో పోటీల్లో క్రీడా కారులు పాల్గొనాలని చిలకలూ రిపేట ఎంఈవో కె.లక్ష్మి చెప్పారు. ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు నిర్వహించే నియోజకవర్గ స్థాయి క్రీడా, సాంస్కృతిక వేడుకలు శుక్రవారం పట్టణంలోని సాదినేని చౌదరయ్య పబ్లిక్ స్కూల్లో పండుగ వాతావరణంలో ప్రారంభమయ్యాయి. తొలిరోజు వాలీబాల్, త్రోబాల్ పోటీలను ఎంఈవో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, అందుకు తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు. చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు, ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. నియోజకవర్గ నలు మూలల నుంచి 40 క్రీడా జట్లు పోటీల్లో పాల్గొన్నాయి. పోటీలు హోరాహోరీగా కొనసాగుతున్నాయి. పోటీలను వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం షేక్ ఖాదర్ మస్తాన్, పీఈటీలు రాజు, డీవీ రాజు, నాగరాజు, మనోహర్, ఆనంద్, షలోమి, అస్మిత్‌లు పర్యవేక్షిం చారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా ఇన్‌చార్జ్ కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాసర్ జీ, ఇన్‌చార్జ్ బి.భగత్‌సింగ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, సీపీఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, నాయకులు నాయుడు శివ, ఆరాధ్యుల రామకృష్ణ, ఏఐఎస్ఎఫ్ ఏరియా అధ్యక్షుడు మేకపోతుల నాగేశ్వర రావు, కార్యదర్శి తలారి డాపి, నాయకులు ఎం.సాయినాయక్, మధు, లోకేష్‌నాయక్, పి.గోపి, సాహిత్, జాన్‌వెస్లీ, చౌదరయ్య పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ బాషా తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సామాజిక మహా శిల్పంపై దాడిని ఖండించిన నూరి ఫాతిమా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : విజయవాడ నడిబొడ్డున గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 'సామాజిక మహా శిల్పం'పై దాడిని ఖండిస్తున్నట్లు గుంటూరు తూర్పు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నూరిఫాతిమా. పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం గుంటూరు లాడ్జ్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం నందు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, కూటమి ప్రభుత్వం విజయవాడ నడిబొడ్డున గల అంబేద్కర్ విగ్రహ శిలా ఫలకాన్ని ధ్వంసం చేసిన ఘటనకు శుక్రవారం నిరసన తెలిపారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి చేపట్టిన నిరసనలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూల మాలలు వేసి జోహార్లు అర్పించారు. వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని ఓబులేశునిపల్లె ఎస్సీ కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, మండల ప్రత్యేకాధికారి కె.సంజీవరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించారు. కేంద్రంలో తయారు చేసిన ఆహార పదార్థాలను తిని రుచి చూశారు. గర్భిణీ, బాలింతలకు బాలామృతం, గుడ్లు అందజేశారు. ఆయన వెంట ఇన్‌చార్జ్ ఎంపీడీఓ జి.లక్ష్మీనారాయణ గుప్తా, ఇన్‌చార్జ్ సూపర్‌వైజర్ నాగేంద్రమ్మ, సెక్రటరీ వెంకటేష్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

నూతన టీడీపీ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి పట్టణం 9వవార్డులోని గణపతి నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వార్డు టీడీపీ కార్యాలయం ను నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య శుక్రవారం ప్రారంభించారు. అనంతరం కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలి వచ్చారు. ఈ సందర్భంగా నందం అబద్దయ్య మాట్లాడుతూ టీడీపీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రజాసంక్షేమం, గ్రామాలు, వార్డుల సమగ్రాభి వృద్ధి ముఖ్య మంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలతో సంబంధం లేకుండా సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందజేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తమ్మిశెట్టి జానకీదేవి, పోతినేని శ్రీనివాస రావు, గుత్తికొండ ధనంజయరావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన

విశాలాంధ్ర-వినుకొండ : అఖిల భారత కిసాన్ మహాసభ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అను కూలంగానూ రైతులకు వ్యతిరేకమైన కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత కిసాన్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు తోట ఆంజనేయులు మాట్లాడుతూ దేశ సంపదను లూటీ చేస్తున్న కార్పొరేట్ సంస్థలని బహిష్కరించాలని నరేంద్ర మోడీ ప్రధాని ప్రధానిగా బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పుడు నుండి గౌతమ్ ఆదాని అంబానీ సోదరులకు వేదాంత అనిల్ అగర్వాల్ మున్నగు పెట్టుబడిదారులకు వివిధ రూపాలలో వారికి లబ్ధి చేకూర్చే విధానాల అమలు చేస్తున్నారు. సామాన్య ప్రజలు పైన పన్నులు భారాన్ని పెంచిస్తూ కార్పొరేట్ సంస్థల పైన సంపద పన్ను రద్దు చేసే రద్దు చేయడమే గాక కార్పొరేట్ సంస్థలకు 30% నుండి 20% వరకు ట్యాక్స్ తగ్గిస్తూ కేంద్రానికి ఆట సుమారు ఒక కోటి 45 లక్షల ఆదాయం తగ్గుతుంది. కార్మిక సంఘం కార్యదర్శి ఎస్కే ఫిరోజ్ మాట్లాడుతూ మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక విధానాలను అమలు తెలుస్తుందని మూడు లేబర్ కోట్లు తీసుకొచ్చి గతంలో సాధించుకున్న కార్మిక హక్కుల్ని కాల రాసిందని ఈ దేశంలో ఒక విధానాన్ని కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగానూ కార్మికులకు వ్యతిరేకంగానూ అనేక చట్టాలు తీసుకురావడంలో కేంద్ర ప్రభుత్వం ముందుసాగుతుంది. కార్యక్రమంలో కార్యం రైతు సంఘం నాయకులు కామా వెంకటేశ్వర్లు, కార్మిక సంఘం నాయకులు పల్లపాటి భాస్కర్, సంఘం దుర్గాప్రసాద్, మునగపాటి ప్రసాద్, లింగా, చారి, యువజన నాయకులు గోపి, తదితర రైతులు, కార్మికులు పాల్గొన్నారు.

మాచర్ల సీఐగా పచ్చిపాల ప్రభాకర్

విశాలాంధ్ర-మాచర్ల: మాచర్ల టౌన్ సిఐగా పచ్చిపాల ప్రభాకర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు విధుల్లో ఉన్న బ్రహ్మయ్య బదిలీ కావడంతో ప్రభాకర్ ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా సిఐ ప్రభాకర్ మాట్లాడుతూ ట్రాఫిక్ పై దృష్టి సారిస్తానన్నారు. గుట్కా, మట్కా, జూదం వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. చట్టపరమైన సమస్యలుంటే తన దృష్టికి తీసుకురాలన్నారు. వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానన్నారు.

కీటకజనిత వ్యాధులపై పునఃశ్చరణ తరగతులు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కీటక జనిత వ్యాధులపై అవగాహన కలిగించుటకు పునఃశ్చరణ తరగతులను రాష్ట్ర ఎంటమాలజిస్ట్ కన్సల్టెంట్ శ్రీపోలు కొండారెడ్డి అధ్యక్షతన జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం నిర్వహణలో ఎర్రబాలెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమావేశ మందిరంలో నిర్వహించడం జరిగింది. వర్షాకాలం దృష్ట్యా నీటి నిల్వలు ఉండుటవలన దోమలు లార్వాలు తమ సంతతిని అభివృద్ధి చేసుకొని ప్రౌఢ దశలార్వాలుగా అభివృద్ధి చెంది మానవ మనుగడకు అంతరాయం కలుగుతాయని కావున జిల్లాలోని సబ్ యూనిట్ అధికారులందరూ అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు పరిశీలించుకుని దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను మలేరియా, చికెన్ గునియా, డెంగ్యూ, ఫైలేరియా, మెదడువాపు వ్యాధులను అరికట్టాలని వాటికి తగులు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి ధరావత్ రాజునాయక్, తెనాలి అసిస్టెంట్ మలేరియా అధికారి చిరసాని ప్రభాకర్‌రెడ్డి, సబ్ యూనిట్ అధికారులు అందె బాలచంద్ర మౌళి, శివగణేష్, చల్లా వెంకటేశ్వర్లు, ఏ.శ్రీమన్నారాయణ, శ్రీకంఠ ఉమాకాంత్, వంగల పున్నారెడ్డి, ప్రశాంత్ కుమార్, టి.సాంబయ్య, బి.వెంకటప్పయ్య, సుధీర్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-నూజెండ్ల: ప్రతి ప్రభుత్వ శాఖలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలన్న లక్ష్యంతోనే 2005 లో సమాచార హక్కు చట్టం తీసుకురావడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి సుగుణా బేగం షేక్ తెలిపారు. మండలంలోని కంభంపాడు రైతు సేవా కేంద్రంలో శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం-2005 పై జరిగిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఏవో మాట్లాడుతూ అధికార యంత్రాంగం అదుపులో ఉన్న సమాచారాన్ని పౌరులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఈ సమాచార హక్కు చట్టం రూపకల్పన చేయటం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏఈవో యల్.ఏలీషా, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పెమ్మసానిని కలిసిన బీసీ సంక్షేమ నేతలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: కేంద్ర గ్రామీణ అభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు, జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతి కుమార్ ఢిల్లీలో కేంద్ర మంత్రి ఛాంబర్‌లో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా బీసీలకు స్కిల్ డెవలప్మెంట్‌లో బీసీల ఎదుగుదల, వారికీ రావలసిన ఫండ్స్, హక్కుల గురించి ప్రస్తావించడం జరిగింది. మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్పందిస్తూ త్వరలో బీసీలకు రావలసినవి ఏవి అయితే ఉన్నాయో అవి బీసీలందరికి అందేవిధంగా ప్రోత్సాహిస్తానని హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వర రావు, రాజ్ కిరణ్, పూర్ణ చంద్ర, పళ్ళ రమణ, రవి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే అరవిందబాబు

విశాలాంధ్ర-నరసరావుపేట: రానున్న ఐదేళ్లలో రాష్ట్ర ప్రజల సమస్యలన్నీ పరిష్కారమై రాష్ట్రం అభివృద్ధి బాటలో నడిచేలా ఆశీర్వాదం అందించాలని కలియుగ దైవం వేంకటేశ్వర స్వామిని కోరుకున్నట్లు నరసరావుపేట ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు అన్నారు. శుక్రవారం ఉదయం కుటుంబ సమేతంగా తిరుమలలో స్వామి వారిని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.

వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి సాక్ష్యంగా నగర రోడ్లు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యానికి సజీవ సాక్షాలుగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గం రోడ్లు ఉన్నాయని ఎమ్మెల్యే గళ్ళ మాధవి పేర్కొన్నారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పలు బీటీ రోడ్లకు ఎమ్మెల్యే మాధవి శంకుస్థాపన చేశారు. 33వ డివిజన్ లోని పండరీపురం మెయిన్ రోడ్డు 73 లక్షల రూపాయల అంచనాలతో 580 మీటర్ల రోడ్డును, 43వ డివిజన్లోని నార్నె టవర్స్ ఎదురు నుండి ఆంజనేయస్వామి గుడి (సీతయ్య డొంక) వరకు 55 లక్షల రూపాయల అంచనాలతో 350 మీటర్ల బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొమ్మినేని కోటేశ్వరరావు, పోపూరి నరేంద్ర, ఈరంటీ వర ప్రసాద్, కొల్లి అనిల్, చెరుకూరి తిరుపతిరావు, ఆళ్ళ హరి పాల్గొన్నారు.

ప్రభుత్వం దృష్టికి జూట్ మిల్ కార్మికుల సమస్యలు

స్థానిక పట్టాబిపురంలో ఉన్న జూట్ మిల్లు కార్మికుల సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి వారికి అండగా ఉంటానని ఎమ్మెల్యే మాధవి హామీ ఇచ్చారు. శుక్రవారం జూట్ మిల్లు వద్ద టీఎన్టీయుసి ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నాకు ఎమ్మెల్యే సంఘీభావం కార్యక్రమంలో యడ్లూరి నిరీక్షణ రావు పాల్గొన్నారు.

18న తెనాలిలో జిల్లా పవర్ లిఫ్టింగ్ పోటీలు

విశాలాంధ్ర-మంగళగిరి : ఈ నెల 18వ తేదీ ఆదివారం తెనాలి గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మాస్టర్స్(మెన్, ఉమెన్) క్లాసిక్ పవర్ లిఫ్టింగ్, బెంచ్ ప్రెస్ 2024 పోటీలు నిర్వహించబడతాయని జిల్లా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కొమ్మాకుల విజయభాస్కర రావు, షేక్ సంధానిలు సంయుక్తంగా తెలిపారు. ఈ పోటీలను జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ ఘట్టమనేని సాయి రేవతి, క్విక్ జిమ్ వారు ఈ పోటీలను నిర్వహిస్తున్నారన్నారు. ఈ పోటీలను ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతాయి. ఈ పోటీలో పాల్గొనదలచిన వారందరు వయస్సు ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారంతా వచ్చే నెలలో జరిగే రాష్ట్ర స్థాయిలో పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన పవర్ లిఫ్టర్లు 9346307979, 9700844497 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

నూరు హోటల్ ప్రారంభం

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక ముళ్ళమూరు బస్టాండ్ నందు అల్లాహ్ నూరు హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వినుకొండ శాసన సభ్యులు జీవి ఆంజనేయులు, మాజీ శాసన సభ్యులు మక్కెన మల్లికార్జునరావు, సంద్రపాటి సైదా, నాయకులు పాల్గొన్నారు.

విద్యతోనే ఆదివాసుల అభివృద్ధి

కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఆదివాసులు తమ పిల్లలను విద్యావంతులను చేయడం ద్వారా మంచి భవిష్యత్తు ఉంటుందని, ఆదివాసుల అభివృద్ధి విద్య ద్వారానే సాధ్యమని ఇది ప్రపంచ వ్యాప్తంగా నిరూపితమైన సత్యమని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ పేర్కొన్నారు. స్థానిక రెవెన్యూ కళ్యాణ మండపంలో జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం లో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, గుంటూరు పశ్చిమ శాసనసభ్యులు గళ్ళ మాధవి, ప్రత్తిపాడు శాసన సభ్యులు బి.రామాంజనేయులు, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ సజీల పాల్గొన్నారు. తొలుత కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి సేవాలాల్ మహారాజ్, ఏకలవ్య, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, చెంచు లక్ష్మీ, వెన్నెలగంటి రాఘవయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆదివాసీల జనాభా మూడు శాతం ఉందన్నారు. ప్రభుత్వం గిరిజనులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ తల్లికి వందనం, పై చదువులకు స్కాలర్ షిప్‌లు అందిస్తున్నారని, రెసిడెన్షియల్ స్కూళ్ళు, పాఠశాలలు నిర్వహిస్తున్నారని, కొన్ని మండలాలోని గ్రామాల్లో ఎస్టీ కాలనీలలోని పిల్లలు స్కూల్‌లో జాయిన్ కాలేదని, వారిని స్కూల్‌లో చేర్పించేందుకు అధికార యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. గిరిజన విద్యార్థులకు ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయడానికి మెగా డీఎస్సీ జారీ చేయడం జరిగిందని, గుంటూరులో అర్హులైన 150 మంది విద్యార్థులకు ఉచిత డీఎస్సీ కోచింగ్‌ను అందించడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ప్రత్తిపాడు శాసనసభ్యులు బి.రామాంజనేయులు మాట్లాడుతూ గిరిజనులకు సబ్ ప్లాన్, భూమి కోసం, కోచింగ్ సెంటర్లు, విదేశీ విద్య, గిరిజన కార్పొరేషన్లు తీసుకువస్తున్నామన్నారు. వచ్చే ఆదివాసీ దినోత్సవానికి జిల్లాలో ఆదివాసీ పిల్లలు పదవ తరగతిలో మొదటి, రెండు, మూడవ స్థానాల్లో వచ్చిన వారికి పది వేలు, ఐదు వేలు, మూడు వేల రూపాయలు ప్రోత్సాహకాలు అందజేస్తానని గిరిజనుల సాంస్కృతిని ప్రతిబించేలా, ప్రజల్లో చైతన్యం కలిగించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి శిరీష, బీసీ కార్పొరేషన్ ఈడి దుర్గాబాయి, పంచాయితీ రాజ్ ఎస్ఈ గుర్రం బ్రహ్మయ్య, గిరిజన, దళిత, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు ఉచిత శిక్షణ : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహి స్తున్న డీఎస్సీ పరీక్ష రాసే 150 మంది గిరిజన విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు కోరారు. స్థానిక కలెక్టర్ కార్యాలయములోని గుఱ్ఱం జాషువా సమావేశ మందిరములో శుక్రవారం ప్రపంచ ఆది వాసి దినోత్సవం సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమ శాఖ నిర్వహించిన కార్యక్రమ ంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కొన్ని గిరిజన పాఠశా లలో ప్రహరి గోడలు, మరుగు దొడ్లు లేవని వాటి నిర్మాణానికి యాక్షన్ ప్లాన్ రూపొందించి పరిష్కరించే విధంగా చర్యల్లు తీసుకో వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వానికి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించి పంపడం జరుగుతుంద న్నారు. ప్రధాన మంత్రి జన మాన్ పథకం ద్వారా వసతులు ఏర్పాటుకు చర్యలు తెసుకోవలసిందిగా జిల్లా గిరిజన సంక్షేమ అధికారిని ఆదేశించినట్లు తెలిపారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి లోతేటి వరలక్ష్మి మాట్లాడుతూ ఆది వాసి దినోత్సవ ఆవశ్యకతను వివరించారు.పదవ తరగతిలో ప్రతిభ కనపరచిన ఈశ్వర నాయక్, వెన్నెల బాయి, అభిషేక్ నాయక్, లావణ్య లకు మేమెంటో లతో సత్కరించారు. జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే, వివిధ సంఘ నాయకులు కోటా నాయక్, రాంబాబు నాయక్, చిన్నప్ప పాల్గొని ప్రసంగించారు.

విద్యార్థినీ, విద్యార్థులకు వకృత పోటీలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జాతీయ పుస్తక ప్రేమికుల దినోత్సవం సందర్భంగా మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ గుంటూరు ఆధ్వర్యంలో గుంటూరు 'ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయం నందు 'జ్ఞాన సముపార్జనలో పుస్తకాల ప్రాధాన్యత' అనే అంశంపై వకృత పోటీలు శుక్రవారం నిర్వహిం చారు. ఈ పోటీలకు సుమారు 40 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు మానవత సేవా సంస్థ మొదటి ముగ్గురు విజేతలకు నగదు బహుమతి, సర్టిఫికెట్లు అందజేశారు. చిరిగిన చొక్కా అయినా తొడుక్కో ఒక మంచి పుస్తకం అయినా కొనుక్కో కందుకూరి వీరేశ లింగం పంతులు అన్న సూక్తిని మానవత సేవా సంస్థ సభ్యులు గుర్తు చేశారు. మానవత సేవా సంస్థ సెక్రటరీ కె.సతీష్‌బాబు, మేనేజర్ సాయి కిరణ్, గ్రంథా లయ అధికారి ఎస్.వెంకటేశ్వరరావు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఖరీఫ్‌కు నీరు విడుదల

విశాలాంధ్ర-తాడేపల్లి: మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు టిడిపి తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు ఆధ్వర్యంలో శుక్రవారం ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం ద్వారా ఖరీఫ్ పంటలకు నీటిని విడుదల చేశారు. ముందుగా ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం టిడిపి తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మోటార్ స్విచ్ ఆన్ చేసి పంట పొలాలకు నీటిని విడుదల చేశారు.

పేదల మన్ననలు పొందుతున్న మంగళగిరి రోటరీ

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి గణపతి నగర్ లోని ఇందిరానగర్ యూపీహెచ్‌సీలో శుక్రవారం హెల్త్ సెంటర్‌కు రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో రెండు ఐరన్ బీరువాలు అందజేశారు. ఈ సందర్భంగా హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.అనూషకు రోటరీ క్లబ్ అధ్యక్షులు గాజుల శ్రీనివాసరావు బీరువా తాళాలు అందజేశారు. అనంతరం డాక్టర్ అనూష మాట్లాడుతూ హెల్త్ సెంటర్‌ను ఎన్క్వాస్ గుర్తింపుకు పంపుతున్నప్పుడు రోటరీ క్లబ్, రెడ్‌క్రాస్ సంస్థలు హెల్త్ సెంటర్‌లో పేద ప్రజలకు కావలసిన అవసరాలను సమకూర్చి రాష్ట్రంలోనే తొలి ఎన్క్వాస్ సర్టిఫికెట్ పొందిన హెల్త్ సెంటర్‌గా గుర్తింపు రావడానికి తోడ్పాటు అందించారన్నారు. కార్యక్రమంలో రోటరీ డిస్ట్రిక్ట్ పబ్లిక్ ఇమేజ్ కో-చైర్మన్ ఇసునూరి అనిల్ చక్రవర్తి, రోటరీ కార్యదర్శి అందే మురళి మోహనరావు, రోటరీ ప్రతినిధులు ప్రగడ రాజశేఖర్, ఉడతా శ్రీనివాసరావు, త్రిపురమల్లు సతీష్, హెల్త్ సెంటర్ సూపర్‌వైజర్ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎంసీ చైర్మన్ల ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర-కారంపూడి: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటి చైర్మన్, వైస్ చైర్మన్‌లను కమిటి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎంఈ వోలు కాంతారావు, రవికుమార్‌లు శుక్ర వారం తెలిపారు. ఈ కమిటిలు పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు మౌళిక సౌకర్యాల కల్పనలో దోహదం చేస్తాయని తెలిపారు. చైర్మన్‌లుగా ఎంపిపి యస్ లక్ష్మీపురం చైర్మన్‌గా యస్ ఆంజనేయులు, ఎంపిపియస్ మిరియాల చైర్మన్‌గా ఎం.జ్యోతి, ఎంపిపియస్ పెదకొదమ గుండ్ల (మెయిన్) చైర్మన్‌గా పి బాబులాల్, ఎంపిపి యస్ పెదకొదమ గుండ్ల(యస్‌వి) చైర్మన్‌గా ఎం సాంబయ్య, ఎంపిపియస్ రెడ్డిపాలెం చైర్మన్‌గా కె నాగశ్రీను, ఎంపిపియస్ కాకానివారి పాలెం చైర్మన్‌గా పి రమాదేవి, ఎంపిపియస్ బిఎన్‌కాలనీ చైర్మన్‌గా ఎన్ విజయ రాజు, ఎంపిపి యస్ ఒప్పిచర్ల(యస్‌సి) చైర్మన్‌గా షేక్ సైదావలి, ఎంపిపియస్ నరమాల పాడు(డిడబ్ల) చైర్మన్‌గా జి నాగర్జున, కారం పూడి (బాలురు) కె రవి, ఎపిటిడబ్లు యస్(బాలురు) కారంపూడి ఆర్ చిన్నా నాయక్, ఎపిటిడబ్ల్యుయస్ (బాలికలు) కారంపూడి బి ప్రసాద్‌నాయక్‌లు ఏకగ్రీవంగా ఎన్ను కు న్నారు.

జనావాసాలలో సంచరిస్తున్న మొసళ్ళు

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : గత పది రోజులుగా కురుస్తున్న వర్షాల మూలంగా చెరువులు, క్వారీ గుంతలలో ఉన్నటువంటి మొసళ్ళు జనా వాసా లలో సంచరిస్తున్నాయి. గతవారం జానపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ పక్కనే ఉన్న చెరువు నుంచి రోడ్డు మీదకు మొసలి వచ్చిన సంగతి విధితమే. అదేవిధంగా మాచవరం మండలంలోని పొట్టేళ్ల వాగు సమీపంలోని పొలా లలో మొసళ్ళు సంచరిస్తున్నట్లుగా గ్రామస్తులు తెలిపారు. గురువారం సాయం త్రం పిడుగు రాళ్ల శివారు సీతారాంపురం మైన్స్ వద్దగల క్వారీ గుంతల నుంచి రెండు మొసళ్లు జగనన్న కాలనీలో సంచరిస్తుండగా స్థానికులు చూసి అటవీ శాఖ అధికారులకు తెలియపరచడంతో పట్టుకొని పులిచింతల ప్రాజెక్టులో వదిలినట్లు తెలిపారు. మరల శుక్రవారం రోజు 10 అడుగుల పెద్ద మొసలి డంపింగ్ యార్డ్ పరిసరాలలో తిరగటం గమనించిన మేకల కాపరులు భయంతో కుక్కలను ఉసిగొల్పటంతో ముళ్లపదలలో నుంచి క్వారీ గుంతలోకి దిగినట్లు తెలిపారు. మొసళ్లకు ఏ విధమైన హాని తలపెట్ట కుండా అటవీ అధికారులకు సమాచారం ఇచ్చినట్లయితే వాటిని పట్టుకొని సురక్షితమైన సమీప పులిచింతల ప్రాజెక్టులో వదిలివేయడం జరుగుతుందని అటవీ అధికారులు తెలిపారు.